15 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 166 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

- సిఎస్‌తో ఎడిబి ప్రతినిధుల చర్చలు

**హైదరాబాద్,నవంబర్14( వెలుతురు):** ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మూసి నది సుందరీకరణ, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి, రాష్ట్రంలో రోడ్ల విస్తరణ తదితర ప్రాజెక్టులపై ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి



- భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు
- రెండోస్థానంలో నిలిచిన మాగంటి సునీత
- డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి

జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది
- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా
- కెటిఆర్,హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్,నవంబర్14( వెలుతురు):** *హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం.*

ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పదిరౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం. ఈ విజయంతో నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించా రు.

జూబ్లీహిల్స్ నియోజ వర్గంలో ఇప్పటి వరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట (2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం

## 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- శాఖల వారీగా పాల పాలసీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఏర్పాట్లు, పాలసీ రూపకల్పనపై రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,నవంబర్14( వెలుతురు):** డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సమ్మిట్ గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో





## బీహార్‌లో ఎన్‌డిఎ సునామి

- 202 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ కూటమి
- ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్‌బంధన్
- ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ
- కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



*బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది.*

## కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం

- బీహార్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- దేశం పట్ల ఆ పార్టీకి విజన్ లేదు
- విధ్వంస రాజకీయాలను నమ్ముకున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ పేరుతో ఎన్నికల సంఘంపై ఫిర్యాదులు
- బీహార్ తరవాత ఇప్పుడు తమ దృష్టి ఇక బెంగాల్‌పైనే
- బిజెపి కార్యక్రమంలో విజయోత్సాహంలో ప్రధాని మోడీ



## రాజకీయాల్లో గెలుపోటములు సహజం

- ఓటమితో కుంగిపోయే పరిస్థితి లేదు,
- ప్రతిపక్షపార్టీగా కొట్లాడుతూనే ఉంటాం
- జూబ్లీహిల్స్ ఓటమిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,నవంబర్14( వెలుతురు):** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, జూబ్లీహిల్స్ ఓటమితో కుంగిపోయేదిఇ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై సుమారు 25వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నిక పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం బిఆర్ఎస్ మాత్రమేనని ప్రజలు స్పష్టమైన తీర్పు

## రాహుల్ గాంధీ, కేటీఆర్ ఐరన్ లెగ్స్ మా బ్రాండ్ అంబాసిడర్లు వాళ్లే

- రాహుల్ గాంధీ ఇక పబ్జీ గేమ్ కే పరిమితం
- బెంగాల్ తోపాటు తెలంగాణలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం
- మైనారిటీలంతా ఏకమై కాంగ్రెస్ ను గెలిపించారు
- ఇక హిందువులందరినీ ఏకం చేస్తా కాంగ్రెస్ ను ఓడిస్తాం
- జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీగా మారిపోయింది





- బీఆర్ఎస్ ఉప ప్రాంతీయ పార్టీగా మారింది
- లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- ఎన్నికల ఫలితాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:** భారత దేశంలో రాహుల్ గాంధీ, తెలంగాణలో కేటీఆర్ ఐరన్ లెగ్స్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. బీహార్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ పని ఖతమైందని, రాహుల్ గాంధీ ఇక పబ్జీ గేమ్



## గ్లోబల్ ట్రేడ్ గేట్‌వేగా విశాఖపట్నం

- 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం
- విజనరీ సీఎం చంద్రబాబు వల్లే ఇదంతా సాధ్యం
- ఎపి గురించే కాకుండా దేశం గురించి ఆలోచించే నేత చంద్రబాబు
- సిఐఐ సదస్సులో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్

**విశాఖపట్టణం,నవంబర్14( వెలుతురు):** గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖపట్నం నిలుస్తోందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఉద్ఘాటించారు. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందని అభివర్ణించారు.

## విశాఖలో అట్టహాసంగా సిఐఐ సదస్సు

గవర్నర్, సిఎంలతో కలసి ప్రారంభించిన ఉపరాష్ట్రపతి

ఎపి గ్రోత్ ఇంజన్‌గా మారిందన్న పలువురు పారిశ్రామికవేత్తలు





**విశాఖపట్టణం,నవంబర్14( వెలుతురు):** 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు శుక్రవారం విశాఖపట్నంలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సును భారతదేశ ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. భాగస్వామ్య సదస్సుకు కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ విజయానంద్, సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మెమానీ, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా కరణ్ అదానీ, యూసఫ్ అలీ, బాబా కల్యాణి తదితర దిగ్గజ పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సదస్సులో దేశ, విదేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందని అదానీ పోర్ట్స్, సెజ్ ఎండీ కరణ్ అదానీ ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో కరణ్ అదానీ పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెలిపారు. దీనికి





## దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్

- పెట్టుబడిదారుల లక్ష్యంగా ఎదుగుతోన్న రాష్ట్రం
- పెట్టుబడులకు అనుకూలంగా 25 పాలసీలు అమలు
- 2047లోగా నంబర్ వన్ ఎకానమీ దిశగా భారత్
- 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్లాన్
- స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ
- విశాఖ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ప్రసంగం

## అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

- హైదరాబాద్‌ను గ్లోబన్ ఐటి కేంద్రంగా తీర్చి దిద్దారు
- మోడీ నేతృత్వంలో అర్థికాభివృద్ధి భారత్ దూకుడు
- విశాఖ సిఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



**విశాఖపట్నం,నవంబర్14( వెలుతురు):** అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారురు. ఉమ్మడి ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు .30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు.

https://epaper.velthuru.com

జనరల్ వార్తలు

వెలుతురు

## 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని పలు అంశాల మీద చర్చించారు. సమీక్షలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించుకుంటున్నాం. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలి. డిసెంబర్ 9 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకోబోతున్నాం. తెలంగాణ భవిష్యత్ కు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది. పాలసీ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుంది. శాఖల వారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ నెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి. ఈ గ్లోబల్ సమ్మిట్ కు వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానించండి. వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో సెక్యూరిటీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

బృందంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో మౌళిక సదుపాయాల కల్పన, రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ లో సివరేజ్ ప్లాంట్ ల నిర్మాణం. రోడ్ల విస్తరణ, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ అనుసంధానం, టి.ఎస్.ఆర్.టి.సి, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి లలో చేపట్టే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ వివరాలు, ఆర్థిక పరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. పరస్పర సహకారంతో నిర్దేశిరచిన ప్రాజేక్టులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనువైనదని దేశంలో ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్ గా ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, టిజిఐఐసి డైరెక్టర్ శశాంక, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ముసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో గెలుపోటములు సహజం

ఇచ్చారని అన్నారు. ఇకపైనా ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం' అని అన్నారు వ్యక్తిగత సమస్యలు ఉన్నా, పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం కోసం నిర్విరామంగా పనిచేశారు. వారికి పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి బూత్‌లో స్థానిక నాయకత్వం బాగా పనిచేసింది. మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఆమె ఎంతో కష్టపడ్డారు. ఒక రకంగా పోరాటమే చేశారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలిపారు. 2014 నుంచి 23 మధ్య మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికలోనూ గెలవలేదు. మేము ఐదు గెలిచాం. రెండింటిలో ఓడిపోయాం. జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తే కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకట్రెండు కార్పొరేట్ సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించగలిగాం. ప్రజా సమస్యలు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. కుల, మత రాజకీయాలు, అసభ్య పదజాలం ఉపయోగించలేదు. చాలా హుందాగా పోరాటం చేశాం. ప్రజలకు అవసరమైన పాయింట్లు మాత్రమే చర్చకు పెట్టాం. పదేళ్లు ప్రభుత్వం నడిపిన ఒక జవాబుదారీ పార్టీగా జూబ్లీహిల్స్‌కు ఏం చేశారంటే. రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం అని వివరించారు. జాతీయ స్థాయిలో చూస్తే బిహార్‌లో కాంగ్రెస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నిక భారత రాష్ట్ర సమితికి చిన్న సెట్ బ్యాక్ మాత్రమే. ఫలితాలను సమీక్షించుకుంటాం. ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఓటమికి సాకులు వెతకడం లేదు. చర్చ జరగాలని కోరుకుంటున్నాం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలో కూడా పది చోట్ల ఉపఎన్నికలు రావాల్సిందే. ఒక్క ఉప ఎన్నికకే కాంగ్రెస్ ఇన్ని ఆపసోపాలు పడింది. పది చోట్ల ఉపఎన్నికలు జరిగితే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలను తీసుకొస్తారేమో అని కేటీఆర్ అన్నారు.

# స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

### అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి హాజరు




**హైదరాబాద్,నవంబర్14( వెలుతురు):**
పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని పిటిషనర్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అలాగే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పిటిషనర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. మరో ఇద్దరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, డాక్టర్ సంజయ్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం విచారించనున్నారు. తెల్లం వెంకట్రావుకు పిటిషనర్‌గా ఎమ్మెల్యే కేపీ వివేక్ ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే సంజయ్‌కి పిటిషనర్‌గా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఉన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను పిటిషనర్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామిన్ చేయనున్నారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన ప్రారంభమైంది. ఇది రేపు సైతం కొనసాగుతుంది. ఈ విచారణ స్పీకర్ సమక్షంలో జరుగుతోంది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై జగదీష్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కల్వకుంట్ల సంజయ్ అనర్హత పిటిషన్లు దాఖలు చేసిన విషయం విదితమే. గతంలో పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయిన అనంతరం ఈ విచారణ వాయిదా పడింది. వాస్తవానికి నవంబర్ 12, 13 తేదీల్లో ప్రతివాదులుగా ఉన్న పోచారం, అరికెపూడిని పిటిషనర్ల తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సి ఉంది. కానీ స్పీకర్ ముందుగా నిర్ణయించిన కార్యక్రమాల కారణంగా ఈ విచారణ వాయిదా పడింది. దీంతో తిరిగి నవంబర్ 14,15 తేదీల్లో విచారణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఆవరణలో సందర్శకులు, మీడియాపై ఆంక్షలు విధించారు. ఇక ఇద్దరు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లకు సంబంధించిన ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుపున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్ఎస్ గోపినాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. ఇకపోతే నవీన్ యాదవ్ 2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19శాతం ) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. అయితే కొందరు మీడియా వారు అత్యుత్సాహంతో బిఆర్ఎస్ గెలవ బోతోందని ప్రచారం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదని, దానిపై తరవాత స్పందిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. దీని ద్వారా గత రెండేళ్ల తమ పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపుతో తమ బాధ్యత పెంచిందన్నారు. ప్రజల మన పనితీరును గమనించి తీర్పు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. హ్జ÷్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు వచ్చామన్నారు. కానీ వాటిపైనే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ విష ప్రచారం ఆపాలంటూ బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి బీఆర్ఎస్ అడ్డుతగులుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు రెండేళ్ల పాలనకు ప్రతిఫలమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా అర్థం చేసుకుని సహకరించా లంటూ బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఎవరి పాత్ర ఏంటో, ఎవరి బాధ్యత ఏమిటో ప్రజలు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనుచిత భాషతో అబద్దాలను బీఆర్ఎస్ ప్రచారం చేసిందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌లను నియంత్రించడానికి ఈగల్ ఫోర్స్ తీసుకు వచ్చామని వివరించారు. కబ్జాలను అడ్డుకోవడానికి హైడ్రా తీసుకువచ్చామన్నారు. అయితే నగరాభివృద్ధికి బీఆర్ఎస్ సహకరించకపోగా అడ్డుపడుతోందన్నారు. తాము ఎన్నికలప్పుడే రాజకీయ విమర్శలు చేస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సచివాలయానికి రండంటూ ఆహ్వానించారు. కేంద్రంలో పెండింగ్ ఉన్న రాష్ట్ర అంశాలపై చర్చిద్దామంటూ కిషన్ రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ వివరాలపై ఉన్నతాధికారులతో సమీక్షించి.. నివేదిక సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా ఆదేశించారు. మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం, తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఎన్‌డిఎ సునామి

**పాట్నా,నవంబర్14( వెలుతురు):**
భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90 శాతం స్ట్రైక్‌రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు నాటికి అంతా రివర్స్ అయింది. సర్వే అంచనాలకు మించి ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 201 దాటి వెళ్లిపోతుంది. విపక్ష కూటమి క్రమక్రమంగా తగ్గుకుంటూ వస్తోంది. ఆర్జేడీ కంచుకోటలో కూడా ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచాయి. ఎక్కడా కూడా ఆర్జేడీ ప్రభావం చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగఠ్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఎన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. కడపటి వార్తలు అందే సమయానికి ఎన్‌డిఎ దాదాపుగా 203 సీట్లలో గెలుపొందింది. బీహార్‌లో ఈ స్థాయి విజయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందుగానే ఊహించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించబోయే సీట్ల గురించి ముందుగానే చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గత వారం కూడా అమిత్ షా ఇదే విషయాన్ని మరోసారి నొక్కి చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే బీహార్‌లో ఎన్డీయే కూటమి దూసుకెళ్లడం విశేషం. ÷ఖహార్‌లో ఎన్డీయే కూటమిని పంచ పాడవులతో అమిత్ షా పోల్చారు. ఎన్డీయే కూటమి కింద బీజేపీ, జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామీ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు జట్టు కట్టాయి. తామంతా ఐక్యంగా ఉన్నామని అమిత్ షా గత వారం ప్రకటించారు. ఇక, ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికే మద్దతు ఇచ్చాయి. దాదాపు అన్ని సర్వేలు నితీష్ కుమార్ నేతృత్వంలోని కూటమికి స్పష్టమైన విజయాన్ని అందించాయి. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార



కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్దాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం

కాంగ్రెస్ పార్టీలో మరోసారి చీలిక వచ్చే అవకాశం ఉందని ప్రధానమంత్రి జోస్యం చెప్పారు. కాంగ్రెస్ భాగస్వామ్యులు ఈ విషయాన్ని గ్రహించాలని హెచ్చరించారు. బిహార్‌లో ఎన్డీయే మూడింట రెండు వంతులకు పైగా సీట్లు గెలుచుకుని రికార్డు స్థాయి విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో ప్రధాని శుక్రవారం సాయంత్రం మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌ను తప్పుపడుతోందని, తప్పుడు ఫిర్యాదులు చేస్తోందని, ఓట్ చోరీ వంటి నిరాధార అంశాలను లేవనెత్తుతూ ప్రజలను కులం, మతం పేరుతో విభజిస్తోందని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి దేశం పట్ల సానుకూల విజన్ లేదన్నారు. అదొక ముస్లింలీగ్ మావోయిస్ట్ కాంగ్రెస్ (ఎంఎంసీ)లా మారిందని చెప్పారు. కాంగ్రెస్ ఎజెండా మొత్తం ఈ అంశంపైనే నడుస్తోందని అన్నారు. ఈ కారణంగానే కాంగ్రెస్‌లో ఒక కొత్త బ్రాంచ్ ఆవిర్భవించబోతోందని, అది కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్ కంటే కూడా దారుణంగా ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నెగిటివ్ పాలిటిక్స్‌పై ఆ పార్టీ మిత్రులు, మద్దతుదారుల్లో కూడా ఆలోచన మొదలైందని, కాంగ్రెస్ తనకు తాను మునగడంతో పాటు తమందరినీ ముంచేస్తుందనే ఆందోళనలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. బిహార్ ప్రజలు ఎన్డీయేకు ప్రచండ విజయం అందించారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఫిర్ ఏక్ బార్.. ఎన్డీయే సర్కార్ అంటూ నినదిస్తూ మరోసారి అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ్, కర్పూరి ఠాకూర్‌కు నివాళులర్పించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో దిల్లీలోని భాజపా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ విజయం బిహార్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు తమలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. కొన్ని పార్టీలు 'ముస్లిం-యాదవ్-' అనే బుజ్జగింపు సూత్రాన్ని రూపొందించినప్పటికీ.. తమ అపూర్వ విజయాన్ని మహిళలు, యువత అనే కొత్త 'ఎంవై ' కలయిక సుస్థిరం చేసిందన్నారు. బిహార్‌లో విజయం కోసం అద్భుతంగా కృషిచేసిన ఎన్డీయే నేతలు, సీఎం నీతీశ్ కుమార్ నాయకత్వాన్ని ప్రధాని అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. మరోసారి జంగల్ రాజ్ రావొద్దని యువత నిర్ణయించుకున్నారు. బిహార్ అసెంబ్లీ విజయం.. భారత ప్రజాస్వామ్య విజయం. గతంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో మధ్యాహ్నం 3గంటల వరకే పోలింగ్ జరిగేది. ఈసారి ఎలాంటి ఘర్షణలు జరగకుండా జరిగాయి. గతంలో 1500 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరిగేది.. కానీ ఈసారి ఒక్క చోట కూడా ఆ అవసరం రాలేదు. గంగానది బిహార్ నుంచి బెంగాల్‌కు ప్రవహిస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో భాజపా విజయానికి బిహార్ విజయం మార్గం సుగమం చేసింది. బెంగాల్ నుంచి జంగల్ రాజ్‌ను తొలగిస్తాం. బిహార్ తన యువతకు కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు అందించడం ద్వారా ప్రపంచానికి తన శక్తిని నిరూపించుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్న జీవి ఆ పార్టీ మిత్ర పక్షాలను హెచ్చరించాను. కాంగ్రెస్‌కు దేశం పట్ల సానుకూల విజన్ లేదు. అదొక 'ముస్లింలీగ్ మావోయిస్టు కాంగ్రెస్‌లా మారింది. ఛఠ్ పూజ గొప్ప సంప్రదాయానికి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ఓటు వేయడం ద్వారా ప్రజాస్వామ్యం, ఎన్నికల కమిషన్‌పై విశ్వాసం ఉంచినందుకు ప్రజలకు అభినందనలు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి అపూర్వ విజయాన్ని అందిస్తూ ఇచ్చిన తమ తీర్పుతో 'జంగల్ రాజ్'కు బిహార్‌లో ప్రవేశం లేదనే బోర్డు పెట్టారన్నారు. హరియాణా, మహారాష్ట్ర, దిల్లీ.. ఇప్పుడు బిహార్ వంటి వరుస ఎన్నికల్లో ప్రజలు ప్రధాని మోదీపై అచంచలమైన విశ్వాసాన్ని చూపించారని ప్రశంసించారు. గతంలో చేసిన తప్పులను మళ్లీ చేయకూడదని ప్రజలు నిశ్చయించుకున్నారని.. అందుకే వరుస ఎన్నికల్లో భాజపాకు ఓటు వేస్తున్నారన్నారు. ఇండి కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ రాఘోపూర్ సీటులో భాజపా అభ్యర్థిపై కేవలం 14,532 ఓట్ల తేడాతోనే విజయం సాధించారన్నారు. డబుల్ ఇంజిన్ పాలన, సీఎం నీతీశ్ కుమార్ సుపరిపాలనకు అనుకూలంగా బిహార్ తీర్పు స్పష్టమైన సందేశమని పేర్కొన్నారు. విపక్షాలు విభజన, బుజ్జగింపు రాజకీయాలకు ప్రయత్నించినా.. ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. అన్ని వర్గాల ప్రజలూ ఎన్డీయేకు ఓటేశారని.. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో తమకు ఓటు వేసినట్లు తెలిపారు. విపక్షాలు బిహార్ ప్రజలను, ఛఠ్ సంప్రదాయాన్ని అవమానించాయని అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ సభలో మోదీని నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సభలో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు పట్టం కట్టారు

- సిఎం రేవంత్ రెడ్డి కార్యదీక్షకు జూబ్లీహిల్స్ ఫలితం నిలువుటద్దం
- సమిష్టి కృషితో సత్ఫలితాలు సాధించాం
- విజేత నవీన్ యాదవ్‌కు అభినందనలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితంతో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉంచారన్న విషయం స్పష్టమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అబద్దాలు, అవాస్తవాలు, విషప్రచారాలు చేసిన పార్టీలకు జూబ్లీహిల్స్ ఓటర్లు కర్రుకాల్చి వాతపెట్టారని అన్నారు. ఇప్పటికైనా ప్రజాతీర్పును పరిగణనలోకి తీసుకొని తమ నోటికి తాళం వేసుకోవాలని హితవు పలికారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసి విజేత నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యదక్షతకు ఈ ఫలితం ఒక రెఫరెండమ్‌గా నిలిచిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జూబ్లీహిల్స్ ప్రజల సేవలో నిమగ్నం కావాలని ఇందుకు ప్రభుత్వం తరపున అన్నివేళలా సహకారం ఉంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వీలైనంత త్వరగా నెరవేరుస్తామని అన్నారు.ముఖ్యంగా తాను ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన రెహ్మత్ నగర్ డివిజన్‌లో అత్యధిక మెజార్టీ కాంగ్రెస్ కి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్, కంటోన్మెంట్, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఫలితాలే పునరావృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో - టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ వ్యూహాలకు ప్రజానుకూల ఫలితం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక విజయం

- ప్రసన్న కుమార్ శర్మ టీపీసీసీ జనరల్ సెక్రటరీ

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:



జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఈ చారిత్రాత్మక విజయం, రాష్ట్రంలో ప్రజాభిమానాన్ని ప్రతిబింబిస్తోందని టీపీసీసీ వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకంలో సమన్వయం, వ్యూహాత్మక ప్రణాళికలు ఈ విజయానికి ప్రధాన కారణమని నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరిగిన మొదటి ఉప ఎన్నికలోనే పార్టీకి గ్రాండ్ విక్టరీ అందించడం మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఆఫీస్ బేరర్స్‌తో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, స్పష్టమైన దిశా నిర్దేశంతో గెలుపు దిశగా నడిపించారు. ఎన్నికల ప్రక్రియ అంతటా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రేయింబవళ్ళు శ్రమించి, ప్రతీ బూత్, ప్రతీ డివిజన్ స్థాయిలో పర్యవేక్షణ చేపట్టి పోల్ మేనేజ్మెంట్‌ను కచ్చితమైన శైలి లో మలిచారు. ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సమన్వయం, సీఎం, టీపీసీసీ చీఫ్ కలిసి నిర్వహించిన తరచు జూమ్ సమావేశాలు, నేతలతో నిరంతర కమ్యూనికేషన్ ఈ విజయాన్ని మరింత బలపరిచాయి. పార్టీ వ్యూహాలు, ఏరియా-వైజ్ పర్యవేక్షణ, గ్రౌండ్ లెవెల్‌లో కేడర్‌కు ఇచ్చిన దిశానిర్దేశం అన్ని కలిసి పనిచేయడంతో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించగలిగింది. పోల్ మేనేజ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో టీపీసీసీ చీఫ్ పాత్ర అత్యంత కీలకంగా నిలిచింది. ఈ విజయం రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచుతున్న విశ్వాసానికి నిదర్శనం కాగా, రాబోయే రోజుల్లో కూడా సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా అమలు చేయడానికి ఈ ఫలితం ప్రేరణగా మారనుంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపు గ్రామ గ్రామాన సంబరాలు చేయండి

- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ను గ్రామగ్రామాన సంబరాలు నిర్వహించండి.. ప్రజా పాలన ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది.. బిఆర్ఎస్ బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని బధనం చేసే ప్రయత్నం చేస్తున్నారు గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అండగా ,పేద ప్రజలకు ఉచిత విద్యుత్,సన్న బియ్యం,రేషన్ కార్డులు,సున్నా వడ్డీ రుణాలు,ఉద్యోగాలు , రుణమాఫీ, రైతు భరోసా ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నాము జూబ్లీహిల్స్ గెలుపు ను ప్రతి కార్యకర్త తమ గెలుపు గా భావించి సంబరాలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్న.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమమే నవీన్ యాదవ్ ను గెలిపించింది

- గెలుపుతో బీసీ బిడ్డపై బీఆర్ఎస్, బీజేపీల కుట్రలు పూర్తిగా విఫలం
- షేక్ పేట్ - యూసుఫ్‌గూడలో కాంగ్రెసుకి మెజార్టీ రావడం శ్లాఘనీయం
- జూబ్లీహిల్స్ ఫలితాలపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమమే.... బీసీ బిడ్డ నవీన్ యాదవును గెలిపించిందని... తమ అభ్యర్థి వెనకబడినవర్గాలకు చెందిన నాయకుడిపై బీఆర్ఎస్, బీజేపీల కుట్రలు పూర్తిగా విఫలం అయ్యాయని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తనకి అప్పజెప్పిన షేక్ పేట్ - యూసుఫ్‌గూడలో మంచి మెజార్టీ రావడం హర్షణీయమని సురేఖ వ్యాఖ్యానించారు. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ రావడం పట్ల తెలంగాణ మంత్రి కొండా సురేఖ హర్షణీయం అన్నారు. జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసం చూపారని తెలిపారు. ఈ తీర్పుతో ప్రజలు బీఆర్ఎస్, బీజేపీని పూర్తిగా తిరస్కరించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇప్పటికే బీఆర్ఎస్ కి ఒక్క సీటు కూడా ఇవ్వలేదని... తాజాగా మళ్లీ అదే సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. జూబ్లీ హిల్స్ ఫలితం ద్వారా బీఆర్ఎస్ కి రాష్ట్రంలో స్థానం లేదని మరోసారి స్పష్టం అయిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు నమ్మి కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ ఇచ్చారని ఆమె అన్నారు. బీసీ యువ నాయకుడు నవీన్ యాదవ్ ని గెలిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, చైర్మన్లు, అలాగే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాత్రింబగళ్లు కష్టపడ్డారని ఆమె గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంతో రాబోయే జీహెచ్ఎంసీ ఎలక్షన్స్, స్థానిక సంస్థల ఎన్నికలు కూడా కాంగ్రెస్ పక్షానే ఉండనున్నాయని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ట్రిబుల్ డిజిట్ దాటే సీట్లు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బీజేపీకి ప్రజలు బలమైన హెచ్చరిక ఇచ్చారని తెలిపారు. షేక్‌పేట్ & యూసుఫ్‌గూడలో మంచి మెజార్టీ రావడం పట్ల కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. షేక్‌పేట్, యూసుఫ్‌గూడ డివిజన్లలో కాంగ్రెస్‌కు మంచి మెజార్టీ రావడం పట్ల మంత్రి కొండా సురేఖ సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాల్లో తాను స్వయంగా, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పలువురు మహిళా నాయకులు, అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి విస్తృతంగా పర్యటించినట్టు చెప్పారు. పార్టీ అప్పగించిన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించానని మంత్రి తెలిపారు.

దాంతోపాటు, వరంగల్ నుండి వచ్చిన 100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు షేక్‌పేట్, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో ఒక నెలపాటు ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల భద్రత, సంక్షేమం కోసం పనిచేస్తున్నందున, మహిళా ఓటర్లు బలంగా మద్దతు ఇచ్చారని చెప్పారు. జూబ్లీహిల్స్ లోని యావత్ బీసీ సమాజం బీసీ బిడ్డ నవీన్ యాదవ్ తో నిలబడి భారీ మెజార్టీ ఇచ్చిందని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు.

# యావత్ దేశం నరేంద్రమోదీ పాలన కోరుకుంటుంది

- కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మెయిల్ రాజకీయంతో జూబ్లీహిల్స్ లో గెలుపొందారు
- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి







హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14: బీహార్ ఎన్నికల్లో NDA భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. ఇందులో రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్, బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మీడియాను ఉద్దేశించి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యావత్ దేశం నరేంద్రమోదీ పాలన కోరుకుంటుంది అని, బీహార్ ఎన్నికల తీర్పు ద్వారా స్పష్టం అవుతుందని అన్నారు. బీహార్ ఎన్నికల్లో 95% పైగా స్ట్రైక్ రేట్ తో నరేంద్ర మోదీ పాలన పట్ల ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సిట్టింగ్ ఎమ్మెల్యే మరణించడంతో సింపతీ ద్వారా, కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య పోటీ తో ఈ ఎన్నిక జరిగిందని అన్నారు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఒక ముఖ్యమంత్రి హోదాలో బ్లాక్ మెయిల్ రాజకీయం చేస్తూ రేవంత్ రెడ్డి గారు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఈ ఎన్నికల్లో గెలుపొందారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యకుంటే రేషన్ బియ్యం, మహిళలకు ఉచిత బస్సు, పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని చెప్పడంతో జూబ్లీహిల్స్ లో ఈ తీర్పు వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దన్న పాత్రలో ఒవైసీ అండదండలతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందని అన్నారు.. రాష్ట్రంలో ఎమ్మెల్యే ల చోరీ నడుస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యం మీద చిత్త శుద్ధి ఉంటే బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏమ్మెల్యే లను రాజీనామా చేయించాలని కోరారు.

# చేనేత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- చేనేత, జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, లక్ష్మీనరసయ్య, నాయకులు

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:




చేనేత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం నాయకులతో కలిసి చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య ను హైదరాబాదులోని కార్యాలయంలో కలిసి వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీనరసయ్యతో కలిసి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు లక్ష కుటుంబాలు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, సంక్షోభంలో కోరుకపోయిన చేనేత రంగాన్ని గట్టు ఎక్కించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలను, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.1 లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తున్నట్టు 14 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, రూ. 33 కోట్లు రుణమాఫీ కోసం విడుదల చేస్తున్నామని ఆయన వెల్లడించారని గుర్తు చేశారు. చేనేత కార్మికుల రుణ బకాయిల వివరాలన్నీ ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉన్నందున సరిపడినన్ని నిధులను విడుదల చేసి రైతన్నల మాదిరిగా నేతన్నలను రుణ విముక్తులను చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 527 చేనేత సహకార సంఘాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. టెస్కో కొనుగోలు చేసిన వస్త్రాలకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో వడ్డీల భారం పెరిగి చేనేత సహకార సంఘాలు అప్పుల్లో కూరుకపోయాయని, వడ్డీల భారం పెరిగి చాలా చేనేత సంఘాలు మూతపడడంతో కార్మికులకు ఉపాధి దొరకని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. చేనేత సహకార సంఘాల రుణాలన్నింటినీ మాఫీ చేసి, బ్యాంకుల ద్వారా కొత్తగా రుణ సహాయం అందించి, మూతబడిన సంఘాలన్నింటినీ తెరిపించాలని కోరారు. సహకార చట్టం ప్రకారం చేనేత సహకార సంఘాలకు 2013లో ఎన్నికల నిర్వహించారని, 2018 తో వాటి కాలపరిమితి ముగిసినా ఇప్పటివరకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. చేనేత సహకార సంఘాల సమాఖ్య "టెస్కో" కు సైతం పాలకవర్గం లేనందున చేనేతల సంక్షేమం పట్టించుకునేవారు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గాలను ఎన్నిక చేసి ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం "నేతన్నకు భరోసా" పథకంలో జియో టాగ్ మగ్గం వేసే చేనేత కార్మికుడికి ఏడాదికి రూ. 18,000, ఒక అనుబంధ కార్మికుడికి రూ. 6000 చొప్పున మంజూరు చేస్తామని ప్రకటించిందని, ఆ పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాల సమాఖ్య టెస్కో నిర్వహణ బాధ్యతలు, ఉద్యోగుల జీతభత్యాలను ప్రభుత్వమే చెల్లించాలని, సహకార సంఘాల పై భారం వెయ్యకూడదని విజ్ఞప్తి చేశారు. చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసి ఈ వృత్తిపై ఆధారపడిన లక్ష మందికి ఏడాది పొడవునా చేతినిండా పని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, చేనేత గ్రామాల్లో డిజైన్లు, రంగుల అద్దకం పై శిక్షణ శిబిరాలు నిర్వహించాలని, మగ్గాలపై నేసిన వస్త్రాలను కొనుగోలు చేసే ప్రజలకు ప్రభుత్వం 30% డిస్కౌంట్ ఇవ్వాలని, గుంత మగ్గం స్థానంలో ఫ్రేమ్ మగ్గాలు, ఆధునిక పరికరాలు ఉచితంగా పంపిణీ చేయాలని, ఇందిరమ్మ పథకంలో చేనేత కార్మికులకు వర్క్ షెడ్లు మంజూరు చేయాలని, చేనేత వస్త్రాలపై "0" జిఎస్టిని అమలు చేయించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. తాము చేసిన విజ్ఞప్తికి చేనేత జౌళి, శాఖ కమిషనర్ శైలజా రామయ్యార్ స్పందించారని, వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారని సత్యం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాషికంటి లక్ష్మీ నరసయ్య, గౌరవాధ్యక్షుడు వెంకట్ రాములు, అధ్యక్షుడు పెండెం సర్వేశ్వర్, నాయకులు జల్ది రాములు, కస్తూరి బిక్షపతి, కర్నాటి మారయ్య, సురపల్లి జనార్ధన్, దుడుక ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17 నుంచి జిన్నింగ్ మిల్లులు సమ్మె ప్రకటించిన నేపథ్యంలో జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులతో మాట్లాడాలని వ్యవసాయశాఖ సెక్రటరీని ఆదేశించిన మంత్రి తుమ్మల

- జిన్నింగ్ మిల్లుల సమస్యలను సీసీఐ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం దిశగా ఒత్తిడి తెస్తామని చెప్పిన మంత్రి ఆదేశం
- పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి.
- కేంద్ర జౌళి శాఖ సూచనల మేరకు రాష్ట్రంలో మరోసారి క్షేత్రస్థాయి పరిశీలన చేసి, జిల్లా వారీ సగటు పత్తి దిగుబడిని లెక్కించేలా కలెక్టర్లకు వెంటనే ఆదేశాలవ్వాని సెక్రటరీని ఆదేశించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14: సీసీఐ వారు తీసుకొచ్చిన నిబంధనలు తమకు నష్టాలు కలిగించే విధంగా ఉన్నందున జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు ఈ నెల 17 నుంచి పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తామని అల్టిమెటం జారీ చేసిన నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులతో మాట్లాడాలని వ్యవసాయశాఖ సెక్రటరీ ని ఆదేశించారు. శుక్రవారం వ్యవసాయశాఖ సెక్రటరీతో మాట్లాడిన మంత్రి తుమ్మల, సీసీఐ వారు తీసుకొచ్చిన %ూ1,ూ%2 నిబంధనలతో రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలను సీసీఐ ఎండి దృష్టికి తీసుకెళ్లి, వారి సమస్యల పరిష్కారం దిశగా సీసీఐ ప్రతినిధులతో మాట్లాడాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ... రాష్ట్ర రైతులు ఇప్పటికే అకాల వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీసీఐ వారు తీసుకొచ్చిన తేమశాతం, ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితి అనే నిబంధనలు రైతులకు ముందు కాళ్లకు బంధం వేసినట్టు, గుదిబండలా తయారయ్యి, పంటను అమ్ముకోవడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత కొంతకాలం నుండి ఇప్పుడిప్పుడే ఎండ తీవ్రత పెరిగి, పత్తిలో తేమ శాతం తక్కువ ఉండే సమయంలో, ఇపుడు జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లను నిలిపేస్తామని చెప్పడం రైతులకు మరిన్ని ఇబ్బందులు



తెచ్చిపెడతాయని అన్నారు. జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పటికే కేంద్రం జౌళిశాఖ మంత్రికి, సీసీఐ ఎండి గారికి లేఖలు రాసినట్టు గుర్తుచేశారు. అయినప్పటికి కేంద్రం నుండి ఎలాంటి స్పందన లేదని, అయినప్పటికి జిన్నింగ్ మిల్లుల డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యల పరిష్కార దిశగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. అందుకోసం రాష్ట్ర అధికారులను ఢిల్లీకి వెళ్లి కేంద్ర అధికారులపై ఒత్తిడి తెచ్చేలా వ్యవసాయశాఖ కార్యదర్శిని ఆదేశించినట్టు పేర్కొన్నారు. అప్పటివరకు రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లలో ఎలాంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోకుండా, పత్తి కొనుగోళ్ళను చేపట్టాలని విజప్తి చేశారు. జిన్నింగ్ మిల్లుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తమ తరపున ఎప్పుడు పోరాడుతుందని తెలిపారు. రాష్ట్రంలో జిల్లావారి సరాసరి పత్తి దిగుబడి గణాంకాలను లెక్కించాలి కేంద్ర జౌళి శాఖ సూచనల మేరకు రాష్ట్రంలో మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి జిల్లా వారీ సగటు పత్తి దిగుబడిని లెక్కించేలా కలెక్టర్లకు వెంటనే ఆదేశాలవ్వాని వ్యవసాయశాఖ సెక్రటరీని మంత్రి తుమ్మల ఆదేశించారు. గత సంవత్సరం దిగుబడిపై 10% పెరుగుదలను పరిగణనలోకి తీసుకుని ఈ సంవత్సరం పత్తి కొనుగోలు పరిమితిని ఎకరానికి 7 క్వింటాళ్లుగా నిర్ణయించడం జరిగిందని కేంద్ర జౌళిశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. అయితే రాష్ట్రంలో చాలా జిల్లాలలో పత్తి దిగుబడి ఎకరానికి 11 క్వింటాళ్ల వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్లు అంచనాల నేపథ్యంలో పత్తి కొనుగోలు పరిమితిని ఎకరానికి 7 క్వింటాళ్ల నుండి 11 క్వింటాళ్ల వరకు పొడిగించాలన్న మంత్రిగారి విజప్తి మేరకు, కేంద్ర జౌళిశాఖ జాయింట్ సెక్రటరీ గారు, తెలంగాణ రాష్ట్రంలో ఎకరానికి సరాసరి పత్తి దిగుబడి గణాంకాలని లెక్కించి పంపించాలని కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు జిల్లావారీ వాస్తవిక పత్తి దిగుబడి గణాంకాలు వెంటనే సేకరించి పంపేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ సెక్రటరిని మంత్రి తుమ్మల ఆదేశించారు.

# సంపాదకీయం..

# బీహార్ ఫలితాలు రాహుల్‌కు గట్టి గుణపాఠం!

బీహార్ ఎన్నికల ఫలితాలు మొత్తం కేవలం మోడీ, అమిత్ షాల వ్యూహంలోనే నడిచాయి. వారిద్దరే ప్రధాన ప్రచారకులుగా ముందుండి నడిచారు. నితీశ్ కుమార్‌ను ముందు నిలబెట్టి యుద్ధం చేసింది ఈ ఇద్దరే అని చెప్పడంలో సందేహం లేదు. నిజానికి బిజెపికి పూర్తి మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నా, నితీశ్‌ను వదులు కోరాదన్న నిర్ణయంతో ముందుకు సాగిన తీరు చూస్తే..బిజెపి వ్యూహం అర్థం చేసుకోవచ్చు. అన్నింటికి మించి సర్ తో లాపతా లేని ఓటర్లను తొలగించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం కూడా బిజెపిదే. బీహార్‌లో చొరబాటుదారులు ఓటర్లుగా మారి శాసించే స్థాయికి వచ్చారు. ఇది బెంగాల్, బీహార్‌ల్లోనే ఎక్కువ శాతంగా ఉంది. దీనిని బిజెపి బాగా అధ్యయనం చేసింది. ఇలా దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులు బీహార్‌లో, బెంగాల్లో ఉండకుండా చేసేందుకు పక్కా ప్రణాళిక రచించి సాహసోపేతంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిజానికి రాహుల్ దీనిని స్వాగతించి ఉంటే ఆయన ప్రతిష్ట పెరిగేది. కానీ అలా చేయకపోవడం వల్ల ఆయన పట్ల ప్రజల్లో కూడా వ్యతిరేకత వచ్చింది. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని ఓట్ చోరీ పేరుతో రాహుల్ చేసిన యాగీ అంతాఇంతా కాదు. పక్క ఇంట్లో దొంగ ఓట్లు ఉన్నాయని తెలిసినా ఏమీ చేయలేని ప్రజలు ఎన్నికల సంఘం వాటిని తొలగిస్తే స్వాగతించారు. అలాగే వాటి తొలగింపును వ్యతిరేకించిన రాహుల్‌ను తిరస్కరించారు. చోరీ ఓట్ల గురించి సుప్రీంలో కేసు వేశారు. తొలగించిన వారిలో ఒక్కరు కూడా తమ ఓటు పోయిందని అఫిడవిట్ దాఖలు చేసినా సమీక్షిస్తామని సుప్రీం తెలిపింది. అలా ఓట్లు పోయినవారితో అఫిడవిట్ వేయాలని రాహుల్‌కు సుప్రీంకోర్టు సూచించినా..ఆ పని చేయలేకపోయారు. ఎందుకంటే తొలగించిన ఓట్లలో ఉన్నవారంతా చనిపోయినవారు, లేదా బీహార్ వదిలి వెళ్లిన వారు లేదా దొంగతనంగా ఓటర్లుగా చేరిన వారని తెలిపోయింది. అందుకే రాహుల్ ఓట్ చోరీ ప్రచారం



ఫలించలేదు. రాహుల్‌తో ఘట్‌బంధన్ పెట్టుకున్న తేజస్వీ యాదవ్ కూడా నిండా మునిగారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్‌ది ధృతరాష్ట్ర కౌగిలి. దానిలో ఎవరు కూడా ఇమడలేదు. వంశపారంపర్య పార్టీగా అనేక సార్లు అధికారం వెలగబెట్టింది. తమ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మాట్లాడకుండా బిజెపిని ఎండగడుతూ పోవడం కూడా కాంగ్రెస్‌కు, దాని వెంట ఉన్న పార్టీలను దెబ్బ కొట్టింది. బాగా లోతుగా విశ్లేషిస్తే...ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రయిక్స్, ఓటర్ల సవరణ వంటి కీలక అంశాలన్నింటినీ ఏదో రకంగా కాంగ్రెస్ వ్యతిరేకంచడమో లేదా తిరస్కరించడమో జరిగింది. బీహార్ రెండోదశ ఎన్నికలకు ముందు ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపైనా కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇది నిఘా వైఫల్యం అని విమర్శించింది. నిజానికి అంతకుముందే భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిని ప్రస్తుతించలేకపోయారు. ఎవరు అధికారంలో ఉన్నా నిఘా అన్నది కొనసాగుతుంది. కానీ ఇవేవీ తెలియకుండా బురదజలలే రాజకీయాలను రాహుల్ ముందుకు తీసుకుని వచ్చారు. ఇదికూడా ప్రజల ఆగ్రహానికి కారణమయ్యింది. అందుకే బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదా మని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారనే చెప్పాలి. ఎంతగా అంటే మళ్లీ మాట్లాడ కుండా కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు బీహార్‌లో పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. ఎన్‌డిఎ కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ ఎన్నికల్లో తమదే విజయం అంటూ చెప్పుకున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేక పోవడం గమనార్హం. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందింది. ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ఇవన్నీ కూడా కాంగ్రెస్, రాహుల్ అనుసరించిన జాతి వ్యతిరేక చర్యలుగా ప్రజలు భావించారు. దేశంలో కొత్తనీరు వస్తోంది. వారంతా దేశం ఏ దిశగా పయనిస్తుందో చూస్తున్నారు. ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తున్నారు. ఈ సమయంలో మోదీతో రాహుల్‌ను పోల్చుకున్నప్పుడు వారు తప్పకుండా మోదీవైపు ఉన్నారు. అలాగే లాలూ పరిపాలనా కాలాన్ని, నితీశ్ వ్యవహార శైలిని కూడా గమనిస్తూ వచ్చారు. బీహార్‌లో గత రెండు దశాబ్దాలుగా నితీశ్ కుమార్ ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు. ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ముఖ్యమంత్రి స్థానంలో మాత్రం నితీశ్ కొనసాగుతున్నారు. 2014-2015లో ఒక ఏడాది మినహా గత 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి నితీశ్ తప్పుకోవడం లేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి ఎక్కువ స్థానాలు వచ్చినా, ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినా నితీశ్ మాత్రం సీఎంగానే కొనసాగుతున్నారు. అయితే ఈసారి నితీశ్ పార్టీ గెలుపు కష్టమని చాలా మంది అంచనా వేశారు. వయస్సు అయిపోయిందన్నారు.. ఈసారి కష్టం అన్నారు. అయినా నితీశ్ మాత్రం ఎన్‌డిఏ ఛత్రం కింద అయితేనే విజయం సాధ్యమని నమ్ముతున్నారు. ఎన్నో కులమత రాజకీయాలతో నిండిన బీహార్ రాజకీయాల్లో నితీశ్ తిరుగులేని నేతగా నిలిచారు. సాధారణ కుర్మీ కుటుంబంలో జన్మించిన నితీశ్, చిన్నప్పుడు రాజకీయాలకు చాలా దూరంగా ఉన్నారు. అయితే 1970ల చివర్లో జేపీ ఉద్యమంతో ప్రజా జీవనంలోకి అడుగుపెట్టిన నితీశ్ రాజకీయ ప్రయాణం ఓ విజయగాథగా మారింది. నితీశ్ ఎదుగుదల ఒక్కరోజులో జరగలేదు. నిజ్ఞం, పట్టుదల, కష్టపడి పనిచేయడం.. ఇవే ఆయన్ని ముందుకు నడిపించాయి. పాత వారిని వదులుకోవడం, కొత్త కూటములు కట్టడం, మళ్లీ పాత వాటిలోకి తిరిగి పోవడం.. నితీశ్ నిర్ణయాలు ఎప్పుడూ ధైర్యంగా, ఊహించని విధంగా సాగాయి. ఎప్పుడు ఏ కూటమిలోకి వెళ్లాలి, ఏ సమయంలో ఏ కూటమి నుంచి బయటికి రావాలి అనేది నితీష్ కుమార్ బాగా అధ్యయనం చేశారని చెప్పొచ్చు. అందుకే ఎన్‌డిఎలో ఉండడం, వెళ్లిపోవడం జరిగింది. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా నితీశ్ అడుగు ముందుకే పడింది. బీహార్ వాసుల జీవితాలను కొంతమేరకు అయినా మెరుగు పరిచిన నాయకుడిగా నితీశ్ మన్ననలు అందుకున్నారు. రాష్ట్రంలో వైద్య, విద్య ప్రమాణాలను మెరుగు పరిచారని పేరు సంపాదించారు. లాలూ హయాంలో మొత్తం కుటుంబపాలన సాగింది. లాలూ లేదంటే రబ్రీ కాదంటే ఇప్పుడు తేజస్వీ వచ్చారు. కాంగ్రెస్‌లో కూడా అదే కనిపిస్తోంది. ఇవన్నీ కూడా బిజెపి బాగా అధ్యయనం చేసి ప్రచారం చేసింది. తగిన వ్యూహం పన్నింది. అందుకే గతం కన్నా మిన్నగా బిజెపి సీట్లను గెలుచుకోగలిగింది. తనకు తిరుగులేదని చాటింది. అన్నింటికి మించి బిజెపి దేశం కోసం పనిచేస్తుందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించదని రుజువు చేసుకుంది. రాహుల్ ఈ ఫలితాలతో అయినా తన వ్యూహం మార్చిస్తే మంచిది. ఇకపోతే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిశోర్ తానే రంగంలోకి దిగి దెబ్బ తిన్నారు. ప్రశాంత్ కిశోర్‌కు వ్యూహాలే తప్ప అమలు చేసేందుకు తగిన ముఖపరిచయం లేదు. అందుకే ఎన్నికల వ్యూహం బెడిసి కొట్టింది. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు, ముఖ్యంగా రాహుల్‌కు గుణపాఠం కావాలి.

## భారీగా పెరుగుతూ..స్వల్పంగా తగ్గిన బంగారం



హైదరాబాద్,నవంబర్14( వెలుతురు):
దీపావళి అనంతరం బంగారం, వెండి ధరలకు రెక్కలొచ్చాయి. వరుసగా పెరుగుతూ లక్షా 35 వేలకు చేరువైంది. ఆపై వరుసగా గోల్డ్ రేట్స్ వరసగా తగ్గాయి. ఇటీవల రోజుల్లో హెచ్చుతగ్గులు జరుగుతున్నాయి. నిన్న భారీగా పెరిగిన పుత్తడి ధరలు.. ఈరోజు కాస్త ఊరటనిచ్చాయి. బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 1 గ్రాము బంగారం ధర రూ.80 తగ్గి.. రూ.12,785 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల 1 గ్రాము ధర రూ.70 తగ్గి.. 11,720గా కొనసాగుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,27,850గా.. 22 క్యారెట్ల ధర రూ.1,17,200గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే 24 క్యారెట్లపై రూ.800.. 22 క్యారెట్లపై రూ.700 తగ్గింది. హైదరాబాద్ మార్కెట్‌లో స్వల్పమైన 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల ధర రూ.1,27,850 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,17,200గా పలుకుతోంది. విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి. మరోవైపు వెండి ధరలు మాత్రం వరుసగా ఐదవ రోజు పెరిగాయి. కిలో వెండిపై నిన్న ఏకంగా 11 వేలు పెరగగా.. నేడు స్వల్పంగా రూ.100 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో ఈరోజు కిలో వెండి ధర రూ.1,73,100గా ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్, విశాఖ, విజయవాడలో రూ.1,83,000గా కొనసాగుతోంది.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ కి
# హృదయపూర్వక అభినందనలు

డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు
తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఘన విజయం సాధించి ఎమ్మెల్యేగా ఎన్నికైన నా ప్రియ సోదరుడు నవీన్ కుమార్ యాదవ్ కి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డా. రేఖ బోయలపల్లి మాట్లాడుతూ నవీన్ విజయం ప్రజాస్వామ్య విజయగాథ, జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, నిజాయితీ, సేవాభావం ఉన్న నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం రోజున ఆయనను మరియు వారి కుటుంబ సభ్యులను కలిసి ఈ భావోద్వేగాలు తెలియజేయడం నాకు ఎంతో ఆనందంగా ఉంది అని పేర్కొన్నారు. నవీన్ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఏఐసీసీ నాయకులకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు, మరియు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేస్తూ మన నియోజకవర్గానికి శుభ్రతా, విలువలు, సేవాస్ఫూర్తి కలిగిన డైనమిక్ యువ నాయకుడిని ఎన్నుకోవడం ప్రజల విజన్‌కు నిదర్శనం" అని అన్నారు. మరింత ప్రజాసేవ, అభివృద్ధి కార్యక్రమాలు, మహిళా సంక్షేమం, యువత భవిష్యత్ దిశగా నవీన్ యాదవ్ అంకితభావంతో పనిచేస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.



## జూబ్లీహిల్స్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందిన నవీన్ యాదవ్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:
జూబ్లీహిల్స్ ఎలక్షన్లలో భారీ మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సందర్భంగా మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేసారు భారీగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మా రోహిణి రెడ్డి ఆధ్వర్యంలో భారీగా అంబర్ పేట నియోజక వర్గంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ మా కాంగ్రెస్ అని అయన దీమా వక్తం చేసారు.

## రాహుల్ గాంధీ, కేటీఆర్ ఐరన్ లెగ్స్
# మా బ్రాండ్ అంబాసిడర్లు వాళ్లే

ఆదుకోవడానికి పరిమితమవుతాడని అన్నారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినప్పటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ పతనం కొనసాగుతూనే ఉందన్నారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ సిట్టింగ్ స్థానాలను కోల్పోయిన తరువాత కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్సే ప్రత్యామ్నాయమని కేటీఆర్ చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. బీహార్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎన్డీఏ కూటమికి అధికారాన్ని కట్టబెట్టి నరేంద్రమోదీ నాయకత్వంపట్ల విశ్వాసాన్ని కనబర్చారన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీహార్ ప్రజలు విశ్వసించలేదని, అభివృద్ధికే పట్టం కట్టారని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మైనారిటీలతో ఒక్కటై కాంగ్రెస్ ను గెలిపించారని అన్నారు. రాష్ట్రంలోని హిందువులంతా ఆలోచించాలని కోరారు. ఇకపై హిందువులందరినీ ఏకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, బీజేఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, తమిళనాడు సహ ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మల్క కొమరయ్య, గౌతంరావు, వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్, వేముల అశోక్ లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు ఏమన్నారంటే... బీహార్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అయ్యింది. 200కుపైగా సీట్లు సాధించడాన్ని స్వాగతిస్తూ అక్కడ కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు. మోదీ నాయకత్వంపై విశ్వాసం, ఆయన చేస్తున్న అభివృద్ధిని గుర్తించి ప్రజలు పట్టం కట్టారు. రూ.17 ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసినా బీహార్ ప్రజలు నమ్మలేదు. అభివృద్ధికే పట్టం కట్టారు. కేంద్రంలోని మోదీ నాయకత్వానికి మద్దతిస్తేనే అధిక నిధులు సాధ్యం, అభివృద్ధి సాధ్యమని నమ్మి ఎన్డీఏ కూటమికి అధికారం కట్టబెట్టారు. కాంగ్రెస్ పార్టీ 60 స్థానాల్లో పోటీ చేస్తే 5 సీట్లకే పరిమితమైంది. జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీగా మారిపోయింది. రాహుల్ గాంధీ ఆ పార్టీ ఆదుకోవాల్సిందే. పట్టీని కేంద్రం నిషేధించినా ఆయన మాత్రం ఇంట్లోనే పట్టీ గేమ్ ఆడుకుంటారు. దేశం మొత్తం పోటీ చేస్తామని టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా ప్రకటించుకున్న కేసీఆర్.. పత్తా లేకుండా పోయారు. చివరకు ఉప ప్రాంతీయ పార్టీగా మారింది. అమిత్ షా చెప్పినట్లుగా అబ్ కీ బార్ 160 పార్ నినాదం సక్సెస్ అయ్యింది. బీహార్ మాదే... వచ్చే ఏడాది జరగబోయే బెంగాల్ లో బీజేపీ అధికారంలోకి రాబోతోంది. 2028లో జరగబోయే తెలంగాణలోనూ కాషాయ జెండాను ఎగరేస్తాం. ఓట్ చోరీపై మాట్లాడుతున్న కాంగ్రెస్ జూబ్లీహిల్స్ లో ఓట్ చోరీ జరగలేదా? చెప్పాలి. రాహుల్ గాంధీ ఇక రాజకీయాలకు సెట్ కాదు. పట్టీ గేమ్ ఆడుకుంటే బెటర్. తెలంగాణలో హిందువులందరినీ ఏకం చేస్తాం. ముస్లింలంతా ఏకమై జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కు ఓట్లేసి గెలిపించారు.దకాంగ్రెస్ గెలిచినందున 6 గ్యారంటీలు అమలయ్యే అవకాశమే లేదు. ఉద్యోగులకు డీఏ ఇవ్వరు. రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ రావు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోయినా గెలిపించారని విర్రవీగే అవకాశముంది. ఆ పార్టీ మెడలు వంచి తీరుతాం. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం. రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం మేమేనని చెబుతున్న బీఆర్ఎస్ నేతలను అడుగుతున్నా... అసెంబ్లీకి రాకుండా, ప్రజా సమస్యలపై స్పందించకుండా ఫాంహౌజ్ కే ప్రధాన ప్రతిపక్ష నేత పరిమితమయ్యాడు కదా? మరి ప్రతిపక్ష పార్టీ ఎట్లా అవుతుంది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీ ఎట్లా అవుతుంది? పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు రాలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా పారిపోయింది. మరి ప్రతిపక్ష పార్టీ ఎట్లా అవుతుందో చెప్పాలి. గత ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు డిపాజిట్ కూడా దక్కలేదు. అయినా అధికారంలోకి వచ్చింది. బీజేపీ కూడా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆశించిన ఓట్లు రానంత మాత్రాన నిరాశ పడేది లేదు. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటుదాం. ఎందుకంటే గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా కూడా ఇయ్యడం లేదు. అక్కడ అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్ర నిధులతోనే. బీజేపీని గెలిపిస్తే కేంద్ర నిధులు వస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడేది, ప్రజా సమస్యలపై నిలదీసే ఏకైక పార్టీ బీజేపీయే. దేశంలో ఐరన్ లెగ్ రాహుల్ గాంధీ. తెలంగాణలో ఐరన్ లెగ్ కేటీఆర్. మాకు బ్రాండ్ అంబాసిడర్లు రాహుల్ గాంధీ, కేటీఆర్ లే. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినప్పటి నుండి బీఆర్ఎస్ పతనం కొనసాగుతూనే ఉంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 99 సీట్లుంటే 56కి తగ్గిపోయాయి. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటే. అందుకే మాగంటి గోపీనాథ్ మరణం, ఆస్తులపై విచారణ జరిపించడం లేదు. గోపీనాథ్ ఆస్తులపై కన్నేశారు. ఆ ఆస్తికి సంబంధించి ఆస్తులను బదలాయిస్తే వాటిపై విచారణ జరపాలి. తెలంగాణ ఏర్పడ్డాక ఇప్పటి వరకు 7గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు చనిపోతే ఒక్కటి మినహా అన్నీ అధికార పార్టీయే గెలుచుకుంది.

### ఎన్.రామచంద్రరావు ఏమన్నారంటే

బీహార్ ప్రజలు బీజేపీ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమికి 200 పై సీట్లను కట్టబెట్టారు. కాంగ్రెస్ ను ఒక్క సీటుకే పరిమితం చేశారు. ఎంఐఎంకు 7 సీట్లు వచ్చాయి. ఓట్ చోర్ అని చెప్పినా, ఎన్నికల కమిషన్ పై ఎన్ని నిందలు వేసినా కాంగ్రెస్ ను జనం పట్టించుకోలేదు. ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే అభివృద్ధి సాధ్యమని నమ్మి మళ్లీ బీహార్ ప్రజలు ఓట్లేశారు. తెలంగాణలోనూ ఆ రిపీట్ కాబోతోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీకి ఎప్పుడూ మెజారిటీ రాలేదు. ప్రజా తీర్పును శిరసావహిస్తాం. అయితే గెలుపు కాంగ్రెస్ ది కానేకాదు. ఎంఐఎం గెలుపుగా భావిస్తున్నాం. గతంలో మజ్లిస్ అభ్యర్థిగా పోటీ చేసిన నవీన్ యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. సిట్టింగ్ సీటు కోల్పోయిన తరువాత కూడా బీఆర్ఎస్ రాష్ట్రంలో ప్రత్యామ్నాయం చెప్పడం ఆశ్చర్యమేసింది. జూబ్లీహిల్స్ ఫలితాలు ఎలా ఉంటాయో మాకు తెలుసు. అయినప్పటికీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు అభినందనలు. అధికార దుర్వినియోగం, డబ్బు, మందుతో కాంగ్రెస్ గెలిచింది. గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు డిపాజిట్ కూడా రాలేదు. అయినా ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చింది. బీజేపీ కూడా అంతే. రాష్ట్రంలో రాజకీయ మార్పులు సంభవిస్తాయి. రౌడీయిజం, అవినీతి పెరిగింది. డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. తెలంగాణలోనూ కాషాయ జెండాను ఎగరేస్తాం. డిసెంబర్ 7న ప్రజా పాలనా దినోత్సవం పేరుతో కాంగ్రెస్ సంబురాలు చేయబోతోంది. ఆరోజు 'కాంగ్రెస్ ప్రజా వంచన దినం' పేరుతో బీజేపీ పెద్ద ఎత్తున పోరాటాలకు ప్లాన్ చేస్తున్నాం.

### ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఏమన్నారంటే

బ్లాక్ మెయిల్ తో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ లో గెలిచింది. కాంగ్రెస్ ను గెలిపించకుంటే సంక్షేమ పథకాలు రావంటూ ప్రజలను సీఎం బెదిరించారు. ఆ భయానికే ప్రజలు ఈ తీర్పు ఇచ్చినట్లు కన్పించింది. ఒక్కసారి అండదండలతో కాంగ్రెస్ గెలిచింది. యావత్ భారతదేశం నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరుస్తోంది. బీహార్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం. అక్కడ 90 శాతం సక్సెస్ సాధించాం. తెలంగాణలో అప్రజాస్వామికంగా ఎమ్మెల్యేల చోరీ నడుస్తోంది. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే ఫిరాయింపు ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకుని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల బరిలోకి దిగాలి.

# నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు ధన్యవాదాలు

**- నవీన్ యాదవ్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి**

**- బిసి విద్యార్థి జేపీసీ చైర్మన్ స్వామి గౌడ్**



**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 14 :**
బిసి అభ్యర్థి నవీన్ యాదవ్ ను జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామిగౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రజాపాలన ప్రభుత్వం లో చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే ఈ ఘన విజయా నికి నిదర్శనం అన్నారు. బిఆర్ఎస్, బీజే పీ కలిసి ప్రభుత్వాన్ని బధ్నాం చేసే ప్రయ త్నం చేస్తున్నాయని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు మాను కోవాలని హెచ్చరించారు. అదేవిధంగా భారీ మెజార్టీతో గెలుపొందిన నవీన్ యా దవ్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. బిసిలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలతో పాటు చట్ట సభలకు జరిగే ఎన్నికల లో కూడ 42 శాతం వాటా ఇవ్వాలని అన్ని పార్టీలను స్వామిగౌడ్ డిమాండ్ చేశారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

**దండు మైలారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాల నదినోత్సవం**



**ఇబ్రహీంపట్నం వెలుతురు నవంబర్ 14:**
ఇబ్రహీంపట్నం మండలం దండు మైలారం గ్రామంలోని టిఎన్ఆర్ జిల్లాపరిషత్ పాఠశాలలో నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవంను పురస్కరించుకొని పిటిఎం నిర్వహించడంతో పాటు స్వయం పరిపాలన దినోత్సవంను కూడ నిర్వహించారు ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు అందరు ఉపాధ్యాయులు అయ్యి వివిధ సబ్జెక్టులను బోధించడంతోపాటు మరికొందరు పిటి మరియు పిడి టీచర్లుగా మారి విద్యార్థులను ఆటలాడించడం యోగాసనాలు వేయించడం జరిగింది పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమాలను పాఠశాల విద్యార్థులు శుక్రవారం రోజున ఉపాధ్యాయులైన విద్యార్థులు పాఠశాల టీచర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు చూసి ఆనందించడం జరిగింది. ఈనాటి స్వయం పరిపాలన దినోత్సవంలో డి విగ్నేష్ ప్రధానోపాధ్యాయులుగా ఎన్ భావన డీఈవో గా మరియు అర్ అశ్విని కలెక్టర్ పాత్రలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి గోవర్ధన్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ శ్రీదేవి నివేదిత సులోచన రామకృష్ణ లింగమయ్య వెంకటరమణ పూజరి రమేశ సుజాత సుమలత పుణ్యవతి రామేశ్వరి అనిత విజయ సురేష్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ ఓపెన్ కరాటే పోటీలకు ఆహ్వానం



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:**
జీవీఆర్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన హైదరాబాద్, బషీర్ బాగ్ లోని ఎల్బీ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిఫ్ పోటీలకు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు, అంబర్ పేట నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ రోహిణ్ రెడ్డిలను అకాడమి డైరెక్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ మహిళా కాంగ్రెస్ నేత దేవిరెడ్డి విజితారెడ్డి, జి. అమృతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అశోక హెూటల్ లో క్రిస్మస్ కేక్ మిక్సింగ్ ఫెస్ట్




**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:**
క్రిస్మస్ వేడుకలకు భాగ్యనగరం సిద్ధమవుతోంది. హైదరాబాద్ లకిడికపుల్ లోని అశోక హెూటల్ లో కేక్ మిక్సింగ్ ఫెస్ట్ తో క్రిస్మస్ సంబరాలు ప్రారంభించారు. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, దేశీయ మద్యంతో పాటు ఖరీదైన వైన్ పోసి హెూటల్ సిబ్బంది తో కలిసి ఎండి డాక్టర్ తేజస్విని రెడ్డి కేక్ మిక్సింగ్ చేశారు. ఈ సందర్భంగా హెూటల్ సిబ్బంది ఉల్లాసంగా ఉత్సాహంగా పోటీపడి కేక్ మిక్స్ చేశారు. ఈ కేక్ మిక్సింగ్‌ను డిసెంబర్ రెండో వారం వరకు నానబెట్టి సోక్ చేసి చివరగా కేక్ తయారీని ప్రారంభిస్తామని హెూటల్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావేద్ తెలిపారు. ప్రత్యేకమైన మసాలాలు లవంగాలు ఇలాచీ పొడర్ను అందులో వేసి ఆల్కహాల్ తో కలిపి మిశ్రమాన్ని తయారు చేస్తామని తెలిపారు. నెలరోజులపాటు వేడిగా ఉండే ప్రదేశంలో ఈ మిశ్రమాన్ని ఉంచి కేకులు తయారు చేసి క్రిస్మస్ , న్యూ ఇయర్ సంబరాలు జరుపుతామని పేర్కొన్నారు. కేక్ మిక్సింగ్ చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని... హెూటల్లో ఉన్న సిబ్బంది మరియు యాజమాన్యం బంధాన్ని మరింత దృఢంగా చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా ఈ కేక్ మిక్సింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

## చిల్డ్రన్స్ డే జరుపుకుంటున్న పిల్లలతో డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:**



శుక్రవారం రోజున భారత మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారికి పిల్లలు అంటే చాలా ఇష్టం కాబట్టి చిల్డ్రన్స్ డే జరుపుకుంటున్న పిల్లలతో కలిసి హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూర్ణచందర్ జోసఫ్ మహేష్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయం పట్ల జన సమితి కార్యాలయంలో సంబరాలు

**బషీర్ బాగ్ వెలుతురు 14 నవంబర్ :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జన సమితి కార్యాలయంలో కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలవడం హర్షించదగ్గ విషయం అన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో గ్రేటర్ హైదరాబాదులో తెలంగాణ జన సమితి పార్టీపై మరింత బాధ్యత పెరిగిందని బస్తీలలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి నాయకులు



మరింత కృషి చేయాలని సూచించారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల నాటికి జన సమితి ప్రాబల్యాన్ని పెంచడానికి ప్రణాళిక రూపొందించాలని నగర కమిటీని కోరారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్ కుమార్ , రమేష్ ముదిరాజ్,కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ ,నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ కార్యాలయ ఇన్చార్జి హనుమంత రెడ్డి జూబ్లీహిల్స్ ఇంచార్జ్ హనుమంత గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దారసత్యం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ, నగర నాయకులు మహమ్మద్ అఫ్జల్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, రమేష్ సురేష్ ,లక్ష్మణ్,, మాణిక్యం, నాగభూషణం, సుధాకర్, అజయ్ గౌడ్ ,వెంకటయ్య, పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకుకులు

**- అర్హులైన వారందరికీ కాంగ్రెస్ ప్రభు త్వంసంక్షేమ పథకాలు అమలు అవుతాయి**

**- మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు రావుల భాష**

**మంచాల వెలుతురు నవంబర్ 14:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ ముదిరాజ్ చెరుకు నరసింహ గౌడ్ కంబాలపల్లి బుగ్గరాములు ఆధ్వర్యంలో అధికారులు నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పూజారి ఎట్టయ్య ఇళ్లు స్లాబ్ ని ర్మాణాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాష ఈ సందర్భంగా మాట్లాడుతూ



ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం పేదప్రజల కోసం ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుంది అన్నారు అర్హులైన ప్రతిపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుంది అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాట ఇచ్చింది అంత మాట తప్పదు పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసి అందుకోవటమే కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వ లక్ష్యం అన్నారు అర్హులైన పేద ప్రజల అందరికీ ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు అవుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ వెంకటేష్ మాజీ సర్పంచ్ అనంగళ్ళ యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ పోలగోని అనిల్ రాజ్ ముదిరాజ్ పూజారి ప్రభాకర్ ముదిరాజ్ జిలామోని శ్రీనివాస్ ముదిరాజ్ పూజారి సుధాకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గెజిటెడ్ భవన్ లో డిపార్ట్మెంటల్ ఫోరం సమావేశం నిర్వహించిన టీజీవో




**బషీర్ బాగ్ వెలుతురు 14 నవంబర్ :**
రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మరియు ప్రధాన కార్యదర్శి ఎ. సత్యనారాయణ ఆధ్వర్యంలో డిపార్ట్మెంటల్ ఫోరం సమావేశం నిర్వహించి, తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ చరిత్రలో మొదటి సారిగా సంబంధిత విభాగాలలో కేడర్ సమస్యలు, పదోన్నతులు, బదిలీలు, 35-40 సంవత్సరాలకు పైగా కేడర్ పెరుగుదల లేకపోవడం, కొత్త జిల్లాల ఏర్పాటు, పునర్వ్యవస్థీకరణ మొదలైన అనేక అంశాలను వివరంగా చర్చించాం అన్ని శాఖల ఫోరమ్‌లు ప్రభుత్వానికి సమస్యలను సూచిస్తాయని మరియు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాయని అధ్యక్షుడు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల కు చెందిన వారు పాల్గొన్నారు మరియు వాటి అధ్యక్ష కార్యదర్శికి ప్రాతినిధ్యం వహించాయి. అటవీ శాఖ శ్రీనివాస్ ఇంజనీరింగ్ ఫోరం, బండి శ్రీనివాస్ ఎంపీఓ పంచాయతీరాజ్ శేషు డీఏఓ ఫోరం షౌకత్ హుస్సేన్ వైద్య , ఆరోగ్య శ్రీనివాస్ సహకార విభాగం జగన్మోహన్ రావు ఆయుష్ విభాగం రవికుమార్ ఎక్సైజ్ విభాగం లక్ష్మణ్ గౌడ్ సర్వే , భూమి రికార్డుల బుచ్చి రెడ్డి ఉన్నత విద్య విభాగం భీమ్ సింగ్ నర్సింగ్ ఆఫీసర్స్ సుజాత పాలిటెక్నిక్ ఫోరం అంజయ్య ఉద్యానవన శాఖ సందీప్ కుమార్ పశువైద్య విభాగం శ్రీనివాస్ శెట్టి పట్టు పరిశ్రమ విభాగం ఇంద్రసేన రెడ్డి వాణిజ్య పన్నులు డి. కిషన్ ప్రసాద్ . ఈ సమావేశంలో ముఖ్య అతిథిదులుగా పాల్గొన్నా వారు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి. శ్యామ్, కోశాధికారి ఎం. ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు జగన్మోహన్ రావు, మహిళా చైర్‌పర్సన్ డాక్టర్ జి. దీపా రెడ్డి, డాక్టర్ శ్రీరామ్ రెడ్డి, డాక్టర్ రామారావు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ కి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

**- బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగం గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బీసీ బిడ్డ నవీన్ యాదవ్ గెలుపు బీసీల విజయంగా భావిస్తున్నామని బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద బాణసంచా పేల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్నటువంటి బీసీ కులాలు అన్ని ఏకమై గెలుపునకు తోట్పాటును అందించారని తెలంగాణలో రాబోయే రోజులలో బీసీల రాజ్యాధికార దిశగా ప్రయాణించేందుకు కృషి చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీ లంతా పార్టీలకతీతంగా బీసీల గెలుపునకు కృషి చేయాలన్నారు.



మంత్రివర్గంలో నవీన్ యాదవ్ కు అవకాశం కల్పించాలి. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ గౌరవ చైర్మన్ జంపాల రాజేష్, తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్, కొమ్మనబోయిన సైదులు యాదవ్ వీరబోయిన లింగయ్య యాదవ్ నరేష్.,అమృతం కళ్యాణ్. గోదా రవీందర్. స్వామి రాజు యాదవ్,భూషణ్. గుండమల్ల వెంకట్. శ్రీనివాస్. వంశీ. తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాపాలనకు రెఫరెండం

**- మంత్రి వాకిటి శ్రీహరి**

**- బిఆర్ఎస్ పార్టీ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయింది**

**- జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి, సంక్షేమానికి పట్టం కట్టారు**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకి రెఫరెండం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం వెలువడిన ఫలితాలను ఉద్దేశిస్తూ మంత్రి వాకిటి శ్రీహరి మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. బి. ఆర్. ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ప్రజలు 3 పర్యాయాలు అవకాశం ఇచ్చిన స్థానికంగా అభివృద్ధి శూన్యమని, ఇప్పుడు అవకాశం ఇస్తే అభివృద్ధి కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఆ పార్టీ నాయకులు చెప్పిన కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మలేదన్నారు. ప్రజల్లో బి. ఆర్. ఎస్ పార్టీ విశ్వసనీయత కోల్పోయిందని విమర్శించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాసరే ఇచ్చిన హామీలు ఒక్కొకటిగా నెరవేర్చుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ సాధించి పెట్టిందన్నారు. నేను, సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇంచార్జిగా బాధ్యత తీసుకున్న వెంగళరావు నగర్ డివిజన్లో 4250కి పైగా మెజారిటీ వచ్చిందన్నారు. ఈ గెలుపు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరింత బాధ్యత పెంచిందని తెలిపారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి నవీన్ యాదవ్ కృషి చేస్తారని హామీ ఇచ్చారు.



# డ్రీమ్స్ స్కూల్ లో ..ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**వెలుతురు, అంబర్ పేట నవంబర్ 14 :**
భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం అంబర్ పేట నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. అంబర్ పేటలోని డ్రీమ్స్ కిడ్స్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో బాలల దినోత్సవాన్ని అట్ట హాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణాలను అందంగా అలంకరించారు. విద్యార్థులకు పాఠశాలలో స్వాగతం పలుకుతూ తరగతి గదిలోకి ఉపాధ్యాయులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వివిధ చిన్నారుల వేషధా రణలో ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఆడిపాడుతూ సందడి చేశారు. ఈ కార్య క్రమానికి ఎన్. వేణుగోపాల్ ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. సృజనాత్మకత, అంకిత భావాలను మేళవించి ఆద్యంతం ఆహ్లాద భరితంగా కార్యక్రమాన్ని కొనసాగించిన విద్యార్థులను, టీచర్లను అభినందించా రు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాం డెంట్ సంతోషి లక్ష్మి, ఉపాధ్యాయ బృం దం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్‌కి శుభాకాంక్షలు

## ఎంబి కృష్ణ యాదవ్ అధ్యక్షులు రాష్ట్ర తెలంగాణ యాదవ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:**
జూబ్లీహిల్స్ బై పోల్ ఎలక్షన్లలో ఘన విజయం సాధించిన వి.నవీన్ యాదవ్ కి తెలంగాణ యాదవ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్. ప్రధాన కార్యదర్శి చోళ ఓం ప్రకాష్ యాదవ్.జి.వెంకటేష్ యాదవ్. బ్రహ్మానంద యాదవ్. కిషోర్. నరసింహ యాదవ్. తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కి మరియు మంత్రులకు TYOPA రాష్ట్ర కార్యవర్గము కృతజ్ఞతలు తెలియజేశారు..

## మునిపంపుల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 14:**
మండలంలోని మునిపంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం రోజు జవహర్ లాల్ నెహ్రూ జయంతి చిత్రపటానికి పూలమాలాలంకరణ చేసి ప్రథ సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ నెలా నిర్వహించే పేరెంట్స్ టీచర్ మీంటింగ్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సందర్భంగా తమ పిల్లల అభివృద్ధిని, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి పేరెంట్స్ అబ్బురపడ్డారు. చిన్నారులు ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొని చదువు విలువ చెప్పే సమాజ చైతన్య స్కిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులతో పాటు ఉపాధ్యాయులూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, పాఠశాల చైర్మెన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 14:**
స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాని ఆధునిక భారత నిర్మాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలికల పాఠశాలలో మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, జినుకల ప్రభాకర్, మొహమ్మద్ నాజర్, వనం చంద్రశేఖర్, గుత్తా నర్సి రెడ్డి, బొడ్డు సాలయ్య, సాల్వేరు లింగం, మొహమ్మద్ అక్రం, గురుకు శివ, అప్పం లక్ష్మినర్సు, కోట సుధాకర్, రాపోలు రాజశేఖర్, లేంకల ప్రవీణ్, మొహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ కరీం, పల్లపు రవి, కక్కిరేని రవీందర్, పాపయ్య, గోవింద్ రెడ్డి, బైరబోయిన శోభ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం

**- పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు, స్వీట్లు పంపిణీ**



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 14:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్లో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ ఈ విజయం కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. ప్రజాస్వామ్య విలువలు, అభివృద్ధి పట్ల కట్టుబాటుతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీకి ఇది మరొక గొప్ప విజయపథం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, మొహమ్మద్ నాజర్, బొడ్డు సాలయ్య, అయ్యడపు నర్సిరెడ్డి, మొహమ్మద్ అక్రం, మొహమ్మద్ కరీం, ఆముద లక్ష్మన్, గురుకు శివ, కోట సుధాకర్, బషీరుద్దవుల, కునురు కృష్ణ, మొహమ్మద్ రిజ్వాన్, నోముల ప్రవీణ్, లెంకల ప్రవీణ్, గొలుసుల ప్రసాద్, మేకల మల్లయ్య, రాపోలు ఉపేందర్, సింగరాజు యశ్వంత్, మొహమ్మద్ అజర్, కందుల శివ, బిక్షం, లవణం సాయి, గంగపురం శంకర్, చిప్పలపల్లి రామచంద్రం, పల్లపు రవి, కక్కిరేని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 14:**




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఇటువంటి గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పలు పుస్తకాలు ఈ గ్రంథాలయంలో ఉన్నాయని తద్వారా వాటిని అధ్యయనం చేసి పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలువాలని కోరారు. గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ రాచమళ్ళ శ్రీను మాట్లాడుతూ ఈరోజు నుండి 20వ తారీకు వరకు గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా మొదటిరోజు పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. రెండవ రోజు వ్యాసరచన పోటీ, మూడవరోజు వకృత్వం పోటీ, నాలుగవ రోజు పాటల పోటీ, 5వ రోజు క్విజ్ పోటీ, చివరి రోజున బహుమతి ప్రదానం ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.చిన్నబాబు, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ఎం. అనిత,డాక్టర్ డి. కిషన్, డాక్టర్.పి బ్రహ్మం, టి. శ్రీనివాస్, ఎం. కరుణాకర్ రెడ్డి, శ్రీదేవి, బసవయ్య , నవీన్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు లేక లారీ డ్రైవరలుగా, గొర్రెల కాపరులుగా మారుతున్న యువత

**- రామన్నపేట-పల్లెపహాడ్ కు నూతన రోడ్డు వేసి సమస్య పరిష్కరించాలి.**
**- సిపిఎం రెండవ రోజు కొనసాగిన సిపిఎం కుటుంబ సర్వే.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 14:**
గ్రామీణ పేదల ఎదుర్కొంటున్న సమస్యల్ని అధ్యయనం చేసేందుకు సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామీణ కుటుంబ సర్వే రామన్నపేట మండలంలో కొమ్మాయిగూడెం, మునిపంపుల, దుబ్బాక గ్రామాల్లో రెండవ రోజు కొనసాగింది. సిపిఎం నాయకత్వం ఇంటింటికి వెళ్లి కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గత 5సంవత్సరాలుగా దరఖాస్తు చేసుకున్న వృద్దులు,వికలాంగులు,వితంతులు, వృత్తిదారులు పింఛన్ అందక ఇబ్బంది పడుతున్నారు. గీత, చేనేత కార్మికుల మాదిరిగా 50సం. నిండిన గొర్రెలకాపారులకు పింఛన్ అందించాలని అన్నారు. గ్రామంలో గత 20సం. క్రితం వేసిన బోర్లు అడగంటి సరిగ్గా పోయకపోవడంతో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని అనేక సార్లు విన్నవించినా ప్రభుత్వ యంత్రాంగం స్పందించడంలేదన్నారు. ప్రజా సమస్యల సాధన కోసం జరిగే సిపిఎం ఆందోళనలో ప్రజలు భాగస్వామ్యం కావాలాన్నారు. అధ్వానంగా మారిన రోడ్లు అవస్థలు పడుతున్న ప్రజలు. మునిపంపుల, దుబ్బాక గ్రామంలో సర్వేలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్ మాట్లాడుతూ రామన్నపేట-పల్లెపహాడ్ ప్రధాన రోడ్డు పూర్తిగా ధ్వాంసమై పెద్ద పెద్ద గుంతలుగా మారి ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నాయాన్నారు. ప్రతి నిత్యం వడ్ల లారీలు, పాఠశాల బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు నడపాలంటే కత్తిమీద సాములా మారిందని అనేక సార్లు పాలకులకు, ఆర్ & బి అధికారులకు విన్నవించినా వారిలో చలనం లేదు ఇలాంటి చర్యలు లేవు అని వాపోయారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి శ్రమదానాలు చేస్తూ గుంతలు పూడుస్తున్నారు. వెంటనే నూతన రోడ్డు నిర్మాణం చేసి ప్రజల తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, జంపాల అండాలు, కందుల హనుమతు, బావండ్లపల్లి బాలరాజు, మేడి గణేష్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, శాఖ కార్యదర్శులు గుండాల ప్రసాద్, శానగొండ వెంకటేశ్వర్లు,డివై ఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానగొండ రామచంద్రం, పుట్టల ఉదయ్ కుమార్,ఎర్ర రవీందర్,గుండాల నరేష్, అశ్విని, పూజ, గుండాల అనిల్ కుమార్, గట్టు మహేష్, కొమ్ము నరేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తో బంగారు భవిష్యత్తు

**- ఆయిల్ పామ్ తోటలు పెంచండి**
**- అధిక లాభాలు పొందండి**





**మునుగోడు వెలుతురు నవంబర్ 14:**
శుక్రవారం రోజున మునుగోడు మండలం పలివెల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయం సహకార పరపతి సంఘం మునుగోడు పరిధిలోని రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా పతంజలి సీనియర్ మేనేజర్ నర్రా రవీందర్ రెడ్డి గారు. మాట్లాడుతూ ఎకరానికి 57 మొక్కలను నాటుకోవచ్చని, వరి కంటే ఎక్కువ లాభాలు పొందవచ్చని, దీనికి ప్రభుత్వం తరపున సబ్సిడీ వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు ఒక్కసారి నాటితే 4 వ సంవత్సరం నుండి మొదలై 35 సంవత్సరాల పాటు ప్రతి నెల ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ అన్నారు, అదేవిదంగా భారత దేశం లో పెరుగుతున్న జనాభా తగ్గట్టు గా ప్రతి ఒక్కరికి ఆహారంలో కనీస అవసరం అయినా నూనె పంట ఇది, ఇప్పటికే మన దేశానికి సరిపడా నూనె పంట సాగులో లేని కారణంగా మన దేశవ్యాప్తంగా ఉన్న అవసరాలకు సుమారు 80,000 నుండి 1,20,000 వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నూనె కోసం మనం ఖర్చు చేస్తున్నాము, మన జిల్లాలో లో ఇప్పటికే దిగుబడులు కూడా ప్రారంభం అయ్యాయి, మన మండలంలో కూడా నీరు ఉన్న రైతులు ఆయిల్ పామ్ పంట వేయడానికి ముందుకు రావాలని దీనికి ప్రభుత్వం కూడా పెద్దఎత్తున సబ్సిడీ లు ఇస్తుంది. కేవలం 20/- లకే ఒక్కో ఆయిల్ పామ్ మొక్కలు ఇస్తుంది, మరియు డ్రిప్ పరికరాలు కూడా SC , ST ,రైతులకు 100%, బీసీ రైతులకు 90%, మరియు ఓసీ రైతులకు 80% రాయితీ వస్తుంది, మరియు మొక్కలు పెంచినందుకు ఎకరాకు 4,200/- రూపాయలు 4 సంవత్సరాల పాటు ఇస్తుంది. రానున్న రోజుల్లో మన దేశ అవసరాలు తీరి రైతులు ఆర్దికంగా బలపడాలి అంటే ప్రతి ఒక్క రైతు ముందుకు రావాలని కోరారు. ఇప్పటికే మన మునుగోడు మండలం లో 220 ఎకరాలు సాగు అవుతుంది, పాల చౌడు నేలలు తప్ప నీరు ఉన్న ప్రతీ రైతు ఆయిల్ పామ్ సాగు చేయవచ్చునని అన్నారు. అనంతరం పలివెల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ మాట్లాడుతూ ఒక ఎకరం వరి సాగు అయ్యే నీటితో సుమారు 3 ఎకరాలకు వరకు ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చు కాబట్టి ఆసక్తి ఉన్న రైతులు ముందు వచ్చి ఆయిల్ పామ్ పంటను వేయాలని తెలిపారు, మార్కెట్ సమస్య కూడా లేదు ప్రభుత్వ ఆధ్వర్యంలో బై బ్యాక్ అగ్రిమెంట్ కూడా ఉంటుంది కాబట్టి ఆయిల్ పామ్ ద్వారా ఇప్పటికే వేసిన రైతులు చెప్పిన ప్రకారం ఎకరానికి సుమారు 1 లక్ష నుండి 1 లక్షా 50 వేల వరకు నికర ఆదాయం వస్తుంది అని తెలిపారు. అదేవిదంగా ఈ కార్యక్రమం లో నల్లగొండ జిల్లా పతంజలి సీనియర్ మేనేజర్ నర్రా రవీందర్ రెడ్డి & పలివెల క్లస్టర్ AEO నిఖిల్, మునుగోడు PACS-CEO సుఖేందర్ & మానిటరింగ్ అధికారి టీ. రేణుక గారు, సంఘ డైరెక్టర్ మార్త మోహన్ రెడ్డి, మునుగోడు పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ పాలకూరి స్వామి, మరియు గ్రామ మాజీ ప్రజాప్రతినిదులు, గ్రామ రైతులు పాల్గొన్నారు

## క్రిష్ణవేణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 14:**



మండల కేంద్రంలోని క్రిష్ణవేణి పాఠశాల విద్యార్థులు శుక్రవారం భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాత బస్టాండ్ ఆవరణలో గల చాచా నెహ్రూ విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.చిన్నారులు వివిధ రకాల స్వాతంత్ర్య సమరయోధుల వేశాధారణలతో చూపరులను అబ్బురపరిచారు. తదుపరి పాఠశాలలో పలు సాంస్కృతిక,వ్యాసరూప కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. విద్యార్థులు కరస్పాండెంట్ పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చాచా నెహ్రూ కు పిల్లలపై గల అమితమైన ప్రేమకు నిదర్శనంగా ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటామని, చిన్నారులు ధరించిన వేశధారణలో తమ తల్లిదండ్రుల యొక్క ప్రోత్సాహన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ జెవిఎన్ఎస్ మణి, ప్రిన్సిపాల్ బొడ్డు యాదగిరి గౌడ్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోటస్ టెంపుల్ లో ఘనంగా ముగిసిన పుష్కర వార్షికోత్సవాలు..

**యాదాద్రి వెలుతురు నవంబర్ 14:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లోని శ్రీమణిద్వీపేశ్వరీ విశ్వజననీ పరాశక్తి పీఠం,శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయం లో మూడు రోజుల పాటు జరిగిన పుష్కర వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి....శుక్రవారం పుష్కర వార్షికోత్సవాలు ముగింపు లో భాగంగా స్థాపిత దేవతా పూజ,శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మూలమూర్తికి పంచమృత నిజాభిషేకం,శత ఘటాభిషేకము,రుద్రహోమము,చండీ సప్త శతీ హావనము, మహాబలి నివేదన, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం, ధ్వజావరోహణము, ఋత్విక్ సన్మానం, అన్న ప్రసాద వితరణ చేశారు.. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దంపతులు ముఖ్య అతిధులు గా హాజరై



అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు..వేదమంత్రాలు,మంగళ వాయిద్యాల,మేళ తాళాలు,భక్తి గీతాలపనాలు,భజనల నడుమ కన్నుల పండుగగా హోమాలు,పూజలు నిర్వహించారు ఆలయ నిర్వాహకులు, స్థానికులు,భక్తులు,ఆర్యవైశ్యలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు... పూజల్లో గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు, కార్యనిర్వాహక అధ్యక్షులు పొద్దుటూరి రాజేశ్వర్ రావు,అధ్యక్షులు, బెజుగం వెంకట నర్సయ్య,ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్, కోశాధికారి బచ్చు చండీశ్వర్,కార్యదర్శి ఉమ్మడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## సహకార సంఘం సేవలను వినియోగించుకోవాలి

**- ఘనంగా సహకార వారోత్సవాలు**



**మునుగోడు వెలుతురు నవంబర్ 14:**
72వ సహకార వారోత్సవాల సందర్భంగా మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సహకార జెండాను ఆవిష్కరించిన NDCCB చైర్మన్ & PACS చైర్మన్ గౌరవ శ్రీ కుంభం శ్రీనివాస్ రెడ్డి గారు ఇట్టి కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు దుబ్బ గోపాల్ , సింగం వెంకన్న, కుతాటి బిక్షమయ్య ,పెరమళ్ళ కృష్ణమ్మ, మేకల మల్లయ్య, మాదరబోయిన యాదయ్య, మార్తా మోహన్ రెడ్డి , మరియు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు ,మాజీ గ్రామ కో ఆప్షన్ సభ్యుడు పాలకూరి నరసింహ ,సెక్రటరీ పాలకూరి సుఖేందర్ సిబ్బంది అశోక్ రెడ్డి, పురుషోత్తం, స్వామినాథ్, లింగస్వామి, చంద్రశేఖర్ ,మరియు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణానికి విరాళాలు అందజేత..



**వెలుతురు, చారకొండ నవంబర్ 14 :**
జేపల్లి గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ అభివృద్ధికి పలువురు నుంచి విరాళాలు అందజేశారు. జేపల్లి గ్రామానికి చెందిన వంకేశ్వరం మల్లేష్ (మెడికల్) రూ.5116, మల్లెపాకుల స్వామి (ఆటో మెకానిక్) రూ .2016, జూపల్లి గ్రామానికి చెందిన అరెకం టి శ్రీనుభాగ్య రూ.1,016 విరాళం శు క్రవా రం హైదరాబాద్ లో...దేవాలయ కమిటీ సభ్యులకు ఇచ్చారు. అనంతరం దాతల ను శాలువాతో సన్మానించి, అభినందన లు తెలిపారు. ఆధునిక హంగులతో దేవా లయ నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారం భించామని చుట్టుప్రక్కల గ్రామాల ప్రజ లు, భక్తులు, అభిమానులు, పలువురు ప్రముఖులు దేవాలయ అభివృద్ధికి సహ కరించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ క మిటీ సభ్యులు కిరాణం షాపు వెంకట య్య,లైన్ మెన్ రాంబాబు, రమేష్, పరు శురాం, నరేందర్ ఉన్నారు.

## ఫోరెన్సిక్ విభాగంలో 60 పోస్టులు

**నోటిఫికేషన్ విడుదల**

**హైదరాబాద్,నవంబర్14 వెలుతురు:**
తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలో 60 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయింది. సైంటిఫిక్ ఆఫీసర్స్, సైంటిఫిక్ అసిస్టెంట్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ అసిస్టెంట్స్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 27 నుంచి డిసెంబరు 15 వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నారు. నోటిఫికేషన్ పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో చూడాలని అధికారులు తెలిపారు.

## అక్షర స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**తూప్రాన్, వెలుతురు నవంబర్, 14:**
తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో ఉన్న అక్షర స్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గీత మరియు అక్షర స్కూల్ ఛైర్‌పర్సన్ ఉష, కరస్పాండెంట్ రామాంజనేయులు ఆధ్వర్యంలో భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అంబికా, ఇన్‌చార్జ్ శశిధర్ పర్యవేక్షణలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా స్పోర్ట్స్ డే కార్యక్రమాలు నిర్వహించారు. స్పోర్ట్స్‌లో విజయం సాధించిన ముస్తాఫా (2వ తరగతి ఏ), గైనిబైటి దేవాంశ్ గౌడ్ (2వ తరగతి ఎ), అక్షయ్ సాయి (2వ తరగతి బి)లకు ఛైర్‌పర్సన్ ఉష, కరస్పాండెంట్ రామాంజనేయులు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను విజయ పథంలో నడిపిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సత్యం శ్రీరంగం....



కూకట్ పల్లి నవంబర్ 14 **వెలుతురు :**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసి, ఘన విజయం సాధించిన నేపథ్యంలో విజయ సారథి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి పగడ్బందీగా అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధినీ కోరుకున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ ప్రజానీకానికి చేసిన ద్రోహానికి జూబ్లీహిల్స్ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపుతో కూకట్ పల్లి డివిజన్ లో అంబరాన్నంటిన సంబరాలు

**- రానున్న స్థానిక ఎన్నికలలో విజయం కాంగ్రెస్ పార్టీదే...**



**కూకట్ పల్లి నవంబర్ 14 వెలుతురు:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మందుల శివకుమార్ అధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలును చూసి ప్రజలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. నాడు కంటోన్మెంటు, నేడు జూబ్లీహిల్స్, రేపు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్ రావు, ఎస్పీ పరశు రాం, శ్రీరాముడు వెంకటేష్, అరుణ్, కన్నారావు, సోఫాన్ రావు, మేరాజ్, శంకర్ రావు, శ్రీకాంత్ రెడ్డి, ముత్తయ్య, రాజు, వెంకట్ యాదవ్, ఎల్లారెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పాలనకు నిదర్శనం....

**- మా పాలనను ప్రజలు ఆశీర్వదించారు, కాంగ్రెస్ పార్టీకి లభించిన ఆధిక్య తో ప్రజాపాలన సత్తా చూపం...**
**- సీఎం రేవంత్ రెడ్డి సమర్థ పాలనా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కార్యాచరణతో కాంగ్రెస్ వరుస విజయాలు సాధిస్తుంది.**
**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి నవంబర్ 14 వెలుతురు:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ యదవ్ గెలుపు సంబరాల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొని హర్షం వ్యక్తం చేసి గాంధీభవన్ లో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులతో కలిసి బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మా అభ్యర్థి పక్కా లోకల్ బిసీ బిడ్డ, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అన్నారు. 10 ఏళ్లు ఏమి చేయలేని బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిన ప్రజలు విశ్వసించలేదు. బిఆర్ఎస్ సెంటిమెంట్ రగిలించిన ప్రజలు విశ్వసించలేదు. కేటీఆర్ బుల్డోజింగ్ అని ప్రచారం చేసిన ప్రజలు నమ్మలేదు. మేము ఎవరిని బుల్డోజ్ చేయలేదు. నగరం మునిగిపోకుండా ఉండేందుకు ప్రజల ప్రయోజనాల దృష్టిలో హైడ్రాను ఏర్పాటు చేశాము అని అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ అహంకార పూరిత వ్యాఖ్యలు తగ్గించుకోవాలి అన్నారు. తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మమ్మల్ని గెలిపించాయన్నారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మా గెలుపు మంత్రాలుగా పనిచేశాయి. సీఎం, మా ప్రభుత్వ పని తీరుకు ఈ విజయం ఫలితం. మంత్రివర్గం కార్యకర్తలు ప్రజలతో ఉన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు, ఇతర ముఖ్య నేతల సమిష్టి కృషితో విజయం సాధించామన్నారు.

# మంత్రి పదవి ప్రాప్తిరస్తు...!!

## బీర్ల ఐలయ్య డైనమిక్ లీడర్

### లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### లోటస్ టెంపుల్ ఆలయ యజమాన్యం, అర్చకుల పొగడ్తలు, ప్రశంసల జల్లులో తడిసి ముద్దైన ప్రభుత్వ విప్ బీర్ల

**పుట్ట హనుమంత్**
**( సీనియర్ జర్నలిస్ట్ )**
**యాదగిరిగుట్ట, నవంబర్ 14 ( వెలుతురు )**

యాదగిరిగుట్ట పట్టణంలోని లోటస్ టెంపుల్ యజమాన్యం, అర్చకుల ప్రశంసలు పొగడ్తల జల్లులో ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తడిసి ముద్దయ్యారు. లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజైన ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన సతీమణి , బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చండీ హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని , మనిదీపేశ్వరీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు గౌరీభట్ల శంకర శర్మ ఆధ్వర్యంలో ఆయనకు అర్చక బృందం వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు, ప్రముఖ పురోహితులు గౌరీభట్ల శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంచి నాయకత్వ పటిమ ఉన్న నాయకుడని అన్నారు. ఆయన లాంటి మంచి మనసున్న నాయకుడికి మరింత మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు . ఆయనకు త్వరలో మంత్రి పదవి వస్తే ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందని అంటూ ఆశీర్వచనంలో భాగంగా ఆయనకు మంత్రి పదవి ప్రాప్తిరస్తు.... అంటూ ఆశీర్వచనం చేశారు. అనంతరం లోటస్ టెంపుల్ అధ్యక్షులు బెజుగం వెంకట నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య డైనమిక్ లీడర్ అని అన్నారు . యాదగిరిగుట్ట దేవస్థానం పునర్నిర్మాణం లో భాగంగా వైకుంఠ ద్వారం నుండి కొండపైకి వెళ్లే రహదారిని ఎత్తుగా మార్చడం వల్ల లోటస్ టెంపుల్ కు రహదారి సమస్య ఏర్పడిందని అన్నారు. ఈ సమస్య వల్ల లోటస్ టెంపుల్ కు ప్రతినిత్యం వచ్చే భక్తుల రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడ్డాయి అని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి లోటస్ టెంపుల్ కు రోడ్డు వేయించి సమస్యను





పరిష్కరించారని అన్నారు. అదే రకంగా తమ వాసవి కన్యకా పరమేశ్వరి సత్రానికి, లోటస్ టెంపుల్ కు అనేక విధాలుగా ఆయన అందిస్తున్న సహాయ సహకారాలు వెలకట్టలేనివని అన్నారు. ఆయన సహకారానికి తాము ఎప్పటికీ కృతజ్ఞతగా ఉంటామని స్పష్టం చేశారు. లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవాలకు ఆహ్వానించగానే ఆయన తన విలువైన సమయాన్ని కేటాయించడమే కాకుండా సుమారు రెండు గంటలకు పైగా లోటస్ టెంపుల్ లో గడిపి మహా చండీ హెూమంలో ఆయన సతీసమేతంగా పాల్గొని లోటస్ టెంపుల్ పై ఆయన ప్రత్యేక భక్తిని, తమపై ఆయనకున్న విశేషమైన ప్రేమను, అభిమానాన్ని చాటుకున్నారని అన్నారు. ఇందుకు ఆయనకు ఎప్పటికీ తాము కృతజ్ఞులమై ఉంటామని , ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని స్పష్టం చేశారు. ఆయనలాంటి డైనమిక్ లీడర్ ను తాము ఎప్పుడూ చూడలేదని, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను లోటస్ టెంపుల్ అధ్యక్షులు బెజుగం వెంకట నరసయ్య పొగడ్తలతో ముంచేత్తారు. ఆయనకు మంత్రి పదవి వస్తే ఈ ప్రాంత సమస్యలు అనేకం పరిష్కారం కావడమే కాకుండా మరింత పెద్ద ఎత్తున ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆయన లాంటి నిబద్ధత కలిగిన లీడర్ మరొకరు లేరని అన్నారు . బీర్ల ఐలయ్యకు కచ్చితంగా మంత్రి పదవి వస్తుందని, ఆయన వచ్చే సంవత్సరం లోటస్ టెంపుల్ 13 వ వార్షికోత్సవానికి మంత్రి హెూదాలో హాజరు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అనిత దంపతులను లోటస్ టెంపుల్ యాజమాన్యం ఘనంగా శాలువాలు పూలమాలలతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం అధ్యక్షులు గడ్డమీది మాధవులు గౌడ్ దంపతులు , లోటస్ టెంపుల్ గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు, అధ్యక్షులు బెజుగం వెంకట నరసయ్య , కార్యనిర్వాహక అధ్యక్షులు పొద్దుటూరి రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్, కోశాధికారి బచ్చు చండీశ్వర్, కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవం విజయవంతం

**- ఆలయ కమిటీ సభ్యుల సమిష్టి కృషి**
**- అందర్నీ సమన్వయం చేస్తూ ముందుకు సాగిన కమిటీ**
**- పుష్కర వార్షికోత్సవాలకు భారీ ఏర్పాట్లు , వైభవంగా ఉత్సవాల నిర్వహణ**

**పుట్ట హనుమంత్**
**( సీనియర్ జర్నలిస్ట్ )**
**యాదగిరిగుట్ట , నవంబర్ 14 ( వెలుతురు )**





యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రముఖ ఆలయం లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవాలు ( 12వ వార్షికోత్సవం ) విజయవంతం అయ్యాయి. లోటస్ టెంపుల్ ఆలయాన్ని నిర్మాణం చేసి ప్రారంభం చేసిన తర్వాత 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పుష్కర వార్షికోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది . ఈ ఉత్సవాల నిర్వహణ కోసం గత కొంతకాలంగా ఆలయ కమిటీ తీవ్రమైన కసరత్తును చేసింది. ప్రధానంగా లోటస్ టెంపుల్ గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు, ఆలయ అధ్యక్షులు బెజుగం వెంకట నరసయ్య , కార్యనిర్వాహక అధ్యక్షులు పొద్దుటూరి రాజేశ్వర్ రావు , ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్,కోశాధికారి బచ్చు చండీశ్వర్,కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాస్ తదితరులు నిరంతరం పుష్కర వార్షికోత్సవం నిర్వహణపై తగిన ప్రణాళికలతో కసరత్తు చేశారు. దాతలు, ప్రముఖుల సహకారాన్ని ఉత్సవాల నిర్వహణకు తీసుకునేందుకు తగిన కృషి చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల తో పాటు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవాలకు భక్తులు తరలివచ్చేలా ఏర్పాటు చేశారు. ఆలయానికి పెద్ద ఎత్తున రంగులు సున్నాలు వేయించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల కోసం వేద పండితులు, అర్చకులు, వైదికులు , బ్రాహ్మణులను రప్పించారు. భక్తబృందం కళాకారులచే భక్తి పాటలు, భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు . మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవ కార్యక్రమాలతో యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరిసింది. ఉత్సవాల నిర్వహణకు భక్తులు స్వచ్ఛంద కార్యకర్తల సహకారాన్ని తీసుకున్నారు. ప్రత్యేకంగా ప్రతిరోజు విశేషంగా హెూమాలను యజ్ఞాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు , మనీ దీపేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తుల తాకిడికి అనుగుణంగా ఆలయ నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు . చివరి రోజున ముగింపు ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతిరోజు భక్తులకు అమ్మవారి ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని అందజేశారు. చివరి రోజున పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు రోజులపాటు అత్యంత వైభవంగా లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో లోటస్ టెంపుల్ కమిటీ విశేషమైన కృషి చేసిందని భక్తులు స్థానికులు ప్రశంసించారు. లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవాన్ని విజయవంతం చేసేందుకు తమకు సహకరించిన భక్తులు స్థానికులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని , ఇదే రకంగా మున్ముందు కూడా తమకు స్థానికులు భక్తులు ప్రతి ఒక్కరి సహకారం ఉండాలని ఆలయ అధ్యక్షులు బెజుగం వెంకట నరసయ్య , ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్, కోశాధికారి బచ్చు చండీశ్వర్, కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాస్ తదితరులు కోరారు.

# బాలల దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..

**కూకట్ పల్లి నవంబర్ 14 వెలుతురు:**
జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్ లోని హెూప్ అఫ్ హంగర్ సేవా సంస్థ వారి పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల పిల్లలు నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పి, రేపు దేశం బాగుండాలన్న దేశ భవిష్యత్తు బాగుండాలన్న అది నేటి బాలల చేతుల్లోనే ఉంటుంది అన్న చాచా నెహ్రూ మాటలను ఆదర్శంగా తీసుకుంటూ బాల బాలికలందరూ మంచిగా చదువుకొని అత్యుత్తమ శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. హెూప్ అఫ్ హంగర్ వారు ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ డే వేడుకలలో పిల్లలతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పిల్లలను స్కూల్లకు పంపించడానికి కూడా ఆర్థికస్తోమత లేక ఇబ్బంది పడుతున్న కుటుంబాలలోని పిల్లలకు ఉత్తమ విద్య అందిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పాండు గౌడ్, పోశెట్టిగౌడ్, సంతోష్ బిరాదర్, వెంకటేశ్వరరావు, రవి కిరణ్, కృష్ణారావు, రమణ రెడ్డి, మీరయ్య, మహేందర్, హేశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ గెలుపుతో బాలానగర్ లో అంబరాన్నంటిన సంబరాలు....



**కూకట్ పల్లి నవంబర్ 14 వెలుతురు:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో కూకట్ పల్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భరత్ కుమార్ ఆధ్వర్యంలో బాలానగర్ డివిజన్ లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. నృత్యాలు చేస్తూ టపాసులు కాల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డి మంచి పాలనకు నిదర్శనం అని తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కి కాలం చెల్లింది. బీజేపీని కూడా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ప్రజలు నమ్మింది ఒక్క కాంగ్రెస్ పార్టీ నేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంథ్ శేఖర్, డిస్ట్రిక్ట్ ఎస్సీ సెల్ మెంబర్ జిల్లా శివ, మైనారిటీ నాయకుడు అక్రమ్, తిరుపతయ్య యాదవ్, పుట్టపగ రాము, సురేందర్, రాము సాగర్, పీటర్, నాగరాజు యాదవ్, ఇమ్రాన్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ విజయం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనం..

**- యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్...**



**కూకట్ పల్లి నవంబర్ 14 వెలుతురు:**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక భారీ మెజారిటీతో (24,711 ఓట్ల మెజారిటీతో) విజయం సాధించిన నేపథ్యంలో అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ, గుడ్ విల్ హెూటల్ చౌరస్తా వద్ద యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకుంటూ 'జై కాంగ్రెస్ పార్టీ' 'జైజై రేవంతన్న' నినాదాలతో ఘనంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి గణనియంగా పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాశినాథ్ యాదవ్, షౌకత్ అలీ మున్నా, సంగమేష్, రాషీద్, నవాజ్, దుర్గేష్, మహేష్, సంతోష్ బిరాధర్, గిరి, సతీష్, సుధాకర్, శ్రీను, వెంకట్, హనుమంతు, మొహమ్మద్, రాజు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకల్లో బండి రమేష్...



**కూకట్ పల్లి నవంబర్ 14 వెలుతురు:**
బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్టేట్ జవహర్ బాల్మంచ్ కోఆర్డినేటర్, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో మూసాపేట్, బాలాజీ నగర్ డివిజన్ లోని బచ్పన్ స్కూల్, ప్రగతి నగర్ కమిటీ హాల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్, చిన్ను పాషా, శేఖర్ గౌడ్, తూము సంతోష్, సచిన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు రెఫరెండమే జూబ్లీహిల్స్ గెలుపు



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 14:**
కాంగ్రెస్ ప్రజాపాలనకు మద్దతుగా ప్రజలు ఇచ్చిన రిఫరెన్స్ మీరు జూబ్లీహిల్స్ గెలుపొని కొల్చారం మండల కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు సందర్భంగా మండల కేంద్రమైన కొల్చారంలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ పేదల నాయకుడు, రైతు బాంధవుడుగా పేరు తెచ్చుకున్న వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడలలో నడుస్తూ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి గొప్ప పాలన అందిస్తున్నారు అన్నారు. గతంలో కాంగ్రెస్, టిడిపి చనిపోయిన ఎమ్మెల్యే స్థానంలో ఉప ఎన్నికలకు పోకుండా వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి ఏకగ్రీవంగా ఎన్నుకునే సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టి పాటించాయన్నారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం ఆ సాంప్రదాయాన్ని తుంగలో తొక్కి ఉప ఎన్నికలకు మళ్లీ తెర లేపింది అన్నారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు బి ఆర్ ఎస్ కు గట్టి బుద్ధి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు

**- ఏవో శ్వేతా కుమారి**



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 14:**
నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త కే రాహుల్ అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులలో నాణ్యమైన విత్తనాల ప్రాముఖ్యతను రైతులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో జిల్లా వ్యవసాయ శాఖ, ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు తలపెట్టిన "నాణ్యమైన విత్తనము– రైతన్నకు నేస్తం" కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్వేతాకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం క్షేత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త కే రాహుల్ ఎం టి యు 1010 వరి విత్తనాన్ని పరిశీలించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి శ్వేతాకుమారి మాట్లాడుతూ అధిక దిగుబడులే లక్ష్యంగా ప్రభుత్వం మండలాల వారిగా ప్రతి రెవెన్యూ గ్రామంలో విత్తన కిట్లు అందజేసింది అన్నారు. రైతులు ప్రభుత్వం అందజేసిన విత్తనాలను పండించి ఇతర రైతులకు సరఫరా చేయాలన్నారు. తద్వారా రైతులందరికీ మంచి లాభాలు దక్కుతాయి అన్నారు. పంట సాగు పై రైతులకు కావలసిన సలహాలు సూచనలు వ్యవసాయ శాఖ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అంబిక, నిరోష, వ్యవసాయ విజ్ఞాన కేంద్రం యంగ్ ప్రొఫెషనల్ శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిహార్ లో గెలుపు చౌటుప్పల్ బీజేపీ శ్రేణుల సంబరాలు...

**చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 14:**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో %చీణూా% కూటమి బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో విజయదుందుభి మోగించి డబుల్ సెంచరీ సీట్లు సాధించినందుకు గాను చౌటుప్పల మున్సిపాలిటీ లో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వచ్చే ఏ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలలో నైనా ఇదేవిధంగా విజయం సాధిస్తాం ఈ దేశానికి బిజెపి నాయకత్వం అవసరం ఆ అవసరాన్ని దేశ ప్రజలు తప్పకుండా ఆదరిస్తారు అందుకే బిజెపి ప్రతి ఎన్నికల్లో విజయం సాధిస్తుంది. ఈ సందర్భంగా చౌటుప్పల పట్టణంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్



జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య కంచర్ల గోవర్ధన్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు చినుకుని మల్లేశం ఉబ్బు బుచ్చయ్య ఉడుగు యాదయ్య గౌడ్ కట్ట కృష్ణ కడారి ఐలయ్య యాదవ్ వనం ధనంజయ ఎడ్ల



మహేశ్వర్ రెడ్డి గోశిక మురళి దేవరకొండ కనకాచారి తోకల సాయికుమార్ అల్మాస్పేట గౌతమ్ వరగంటి భాను ప్రకాష్ బోయ సదానందం బాతరాజు గణేష్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ ఘనవిజయం

### జహీరాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణుల జోష్‌తో సంబరాలు...



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 14:**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలు కాంగ్రెస్ ఖాతాలో విజయం నమోదు చేసిన నేపథ్యంలో, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు భారీగా సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 25 వేల మెజారిటీతో గెలుపొందడం పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని I.B. గెస్ట్ హౌస్ సమీప ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా చేరి టపాసులు కాల్చి, ప్రజలకు మిఠాయిలు పంచుతూ విజయోత్సవాలు జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ "రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,



కాంగ్రెస్ ప్రజా పాలన పట్ల ప్రజలు నమ్మకం ఉంచినందుకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో వచ్చిన తీర్పు స్పష్టమైన ఉదాహరణ. ఇది రేవంత్ అన్నకు ప్రజలు ఇచ్చిన సముచిత గౌరవం" అని పేర్కొన్నారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులు జూబ్లీహిల్స్ విజయం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు మరింత బలాన్ని తెచ్చిందని, ఇదే ఉత్సాహంతో జహీరాబాద్‌లో కూడా పార్టీ కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తారని తెలిపారు. ఈ విజయోత్సవాల్లో పాల్గొన్న ముఖ్య నాయకులు: జహీరాబాద్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింహులు, మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, సీనియర్ నేతలు శుక్లవర్ధన్ రెడ్డి, మహ్మద్ జాఫర్, మాజీ జెడ్పీటీసీ నరేష్, మాజీ ఎం.పి.పి గుండారెడ్డి, మాజీ వైస్ ఎం.పి.పి రాములు, మైనార్టీ అధ్యక్షుడు జమిలాలోద్దిన్, మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అక్బర్, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని, మాజీ కౌన్సిలర్లు ఇనాయత్, యునూస్, మోతిరాం నాయక్, నాగేష్, కాశీనాథ్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు చిన్న, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు శాంత్‌కుమార్, నర్సింహారెడ్డి, జగన్మోహన్, రాజు, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, ఇమామ్ పటేల్, దిలీప్, ఇస్మాయిల్, మల్లికార్జున్, దత్తు, జహీర్ అరబ్బీ, జమిల్, యూత్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, యూత్ నాయకులు ప్రతాప్ రెడ్డి, రాజు నాయక్, మల్లికార్జున్, వినోద్ రాథోడ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన రంజోల్ ప్రభుత్వ హైస్కూల్

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 14:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ ప్రభుత్వ హైస్కూల్‌లో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గెజిటెడ్ హెడ్‌మాస్టర్ నానో సింగ్ రాథోర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో CIE ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్, HYDA Wash in School Projectతో కలిసి పేద, అవసరమున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూస్, ఎగ్జామ్ ప్యాడ్లు, కంపాస్ బాక్స్‌లు, నోట్‌బుక్స్ సహా విద్యా సామాగ్రిని పంపిణీ చేసింది. కార్యక్రమానికి జహీరాబాద్ MEO మానయ్య, రూరల్ జహీరాబాద్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాశీనాథ్, హాజరయ్యారు. అలాగే CIE ప్రాజెక్ట్ హెడ్ మి. సుశాంత్ సర్కార్, సదానంద్ కులకర్ణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి అతిథులు నివాళులు అర్పించడం ద్వారా ప్రారంభమైంది. పాఠశాల సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమ కన్వీనర్‌గా





ఖాజా నిజాముద్దీన్ బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థులు అందించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథుల ప్రశంసలు అందుకున్నాయి. కార్యక్రమం చివర్లో జాతీయ గీతంతో ముగిసింది.

## జహీరాబాద్ ఎస్సీ బాలుర వసతిగృహంలో చట్టాలపై అవగాహన సదస్సు



**జహీరాబాద్, వెలుతురు నవంబర్ 14:**
బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పెద్దలను గౌరవించడం, క్రమశిక్షణతో చదువుకోవడం, చదువుతో పాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. నిత్యజీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను చట్టాలు ఎలా పరిష్కరిస్తాయో వివరించారు. బాలికలు, మహిళల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించినా కఠిన శిక్షలు తప్పవని అవగాహన కల్పించారు. అలాగే మోటార్ వాహనాల చట్టం, పోక్సో చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, ఉచిత న్యాయ సేవలు వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. మీ చుట్టుపక్కల బాల్య వివాహాలు, బాల కార్మికులు గమనించినట్లయితే వెంటనే స్కూల్ ప్రిన్సిపాల్‌కు లేదా 1098 చైల్డ్‌లైన్‌కు సమాచారమివ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆశ్వాసం ఇచ్చారు. ఏ న్యాయ సంబంధిత విషయమైనా తెలుసుకోవాలనుకున్నవారు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్, న్యాయవాదులు శ్రీనివాస్ కన్నా, రుద్రయ్య స్వామి, ఇస్మాయిల్, వసతిగృహ వార్డెన్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉత్తమ సమాజ నిర్మాణం

### సెల్స్ ఫోర్స్ సాఫ్టేర్ సంస్థ ప్రతినిధులు దీపు సంతోష్



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 14 :**
ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరంతరం విద్యా అధ్యయనం చేసి ఉన్నత లక్ష్యాలు సాధించి ఉత్తమ సమాజ నిర్మాణం కోసం కృషి చెయ్యాలని, అందుకు దాతలు మరియు సమాజం తోడ్పాటు అందించాలని సెల్స్ ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రతినిధులు దీప్, హారిక, గౌరవ్, దివ్య, జైపాల్, తేజు, హర్ష, ఝూన్సీ, రోహన్,సుమన్,సంతోష్ అన్నారు.. శుక్రవారం నాడు జడ్పిహెచ్ఎస్ నారాయణ ఖేడ్ పాఠశాలలోని విద్యార్థులకు 30 వేల విలువగల ఇంగ్లిష్ ( కర్సడ్ రైటింగ్ ) చూచివ్రాతల కాపీలను చంద్రశేఖర్ ఆచార్య కోరిక మేరకు సెల్స్ ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రతినిధులు అందించారు.. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సాంకేతిక విద్యను అందిస్తే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అన్నారు . అందుకోసం తాము గత సంవత్సరం నుండి నారాయణఖేడ్ ప్రాంతంలోని వివిధ పాఠశాలకు ఆంగ్ల నిఘంటువులు ఇతర విద్యా సామాగ్రి అందించామని జడ్పీహెచ్ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలో ప్రతిరోజు సాయంత్రం ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణకు సహకరిస్తున్నామన్నారు ..రాబోవు రోజులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మన్మధ కిషోర్ మాట్లాడుతూ చంద్రశేఖర ఆచార్య సహకారంతో వివిధ స్వచ్ఛంద సంస్థల వారు మా పాఠశాలకు రావడం విద్యాభివృద్ధి కోసం సహకరించడం అభినందనీయమన్నారు .. ఈ కార్యక్రమంలో సెల్ స్ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రతినిధులు ఉపాధ్యాయులు రాజశేఖర్, జైపాల్ రెడ్డి, హమీద్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు .

## బీహార్ ఎన్నికల్లో NDA గెలుపు

**- జహీరాబాద్‌లో బీజేపీ శ్రేణుల సంబరాలు**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 14:**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆధ్వర్యంలోని NDA కూటమి స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించడంతో దేశవ్యాప్తంగా ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో జహీరాబాద్ పట్టణ బీజేపీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించాయి. పట్టణంలోని భవాని మందిర్ చౌరస్తా వద్ద బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ ఆధ్వర్యంలో శ్రేణులు పెద్ద ఎత్తున కలిసి పటాసులు కాల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ



సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీహార్ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, పరిపాలనను కోరుకుంటూ బీజేపీ కూటమికి ఇచ్చిన తీర్పు దేశంలో సానుకూల రాజకీయాలకు నిదర్శనం అని అభిప్రాయపడ్డారు. దేశంలో BJP బలపడటం, అభివృద్ధి పట్ల ప్రజల విశ్వాసం పెరుగుతున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబత్ జగన్, బీజేపీ రాష్ట్ర నాయకులు విజేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ సభ్యుడు మఠం విశ్వనాథ్, బీజేపీ నాయకులు అరుణ్ కుమార్, సోమ అనిల్, సురేష్ పూరి, పాలింకర్ సంతోష్, అప్పం శ్రవణ్, శివపూజ, శ్రీకాంత్, వేణు ఖద్కే, ఉప్పల శ్రీకాంత్, చందు, అఫ్జల్, దిల్దర్, యువ నాయకులు నిఖిల్ యాదవ్, రుషభ్, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

: జ్ఞాపకాల నుంచి వారసత్వం దాకా

దశాబ్దాలుగా వలసవాద అణచివేతకు వ్యతిరేకంగా దేశ పోరాటాన్ని ధైర్యంగా ముందుకు తీసుకెళ్లిన భారత గిరిజన వీరుల చరిత్ర పూర్తిగా వెలుగులోకి రాలేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో ఈ పరిస్థితిలో గణనీయ మార్పు వచ్చింది. స్మారక కార్యక్రమాలు, స్మారక చిహ్నాలు, ప్రచురణలు, స్మారక చిహ్నాల విడుదలలు, వారి వారసులతో ప్రత్యక్ష సంబంధం ద్వారా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల కథలు ఇప్పుడు భారత జాతీయ వారసత్వానికి మూలస్తంభంగా మారాయి.

జాతీయ సంప్రదాయాల ద్వారా చరిత్రను గౌరవించడం

గిరిజన చరిత్రను భావి తరాలకు అందించాల్సిన ప్రాముఖ్యతను గుర్తించిన మోదీ ప్రభుత్వం... భారత గిరిజన విప్లవకారుడు భగవాన్ బిర్సా ముండా జన్మదినాన్ని పురస్కరించుకుని నవంబర్ 15వ తేదీని జన్‌జాతీయ గౌరవ్ దివస్‌గా ప్రకటించింది. కాలక్రమేణా ఈ సంప్రదాయం జన్‌జాతీయ గౌరవ్ వారోత్సవంగా విస్తరించింది. కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు ఈ వారోత్సవాలను సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు, గిరిజన వీరుల వారసత్వాన్ని భావి తరాలకు అందించే అవగాహనా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తాయి.

2023లో రాణి దుర్గావతి 500వ జయంతిని ప్రభుత్వం జాతీయ వేడుకలుగా ప్రకటించింది. ఇది భారత గిరిజన మహిళల నాయకత్వం, ధైర్యాన్ని మరింత సుస్పష్టం చేసింది.2 ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ స్మారక చిహ్నాలను తరచూ ప్రతిఘటనకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచే ప్రదేశాలతో అనుసంధానించారు:

హుల్ దివస్ సందర్భంగా సంతల్ వీరులైన సిధో – కన్హో, చాంద్ – భైరవ్, ఫూలో – జానోలను సత్కరించిన ప్రధానమంత్రి... వలసవాద అణచివేతకు వ్యతిరేకంగా ధిక్కార స్వరం వినిపించిన వారి ధీరత్వాన్ని ప్రజలందరికీ చిరకాల జ్ఞాపకంగా మలిచారు.

రాజస్థాన్‌లోని బన్‌స్వారాలో గోవింద్ గురు, తిల్కా మాంఝీ, సిద్ధూ–కన్హు, బుధ్ధు భగత్ వంటి మహనీయులను స్మరించుకుంటూ మాన్‌గఢ్ ధామ్ కీ గౌరవ్ గాథ కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు.

జార్ఖండ్‌లోని ఉలిహాటులో బిర్సా ముండా జన్మస్థలాన్ని సందర్శించిన మొట్టమొదటి ప్రధానమంత్రిగా శ్రీ మోదీ నిలిచారు. ఉల్గులన్ ఉద్యమ నాయకుడికి పుష్పాంజలి ఘటించిన ప్రధానమంత్రి దేశ సాంస్కృతిక చైతన్యంలో గిరిజన వీరుల పాత్రను వివరించారు.

### కుటుంబాల భాగస్వామ్యం:

చరిత్రలో గిరిజన యోధులకు ప్రాధాన్యం

ప్రధానమంత్రి మోదీ విధానంలో ఒక గొప్ప లక్షణం... గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల వారసులను నేరుగా కలిసి వారితో మాట్లాడడం... చరిత్ర అంటే కేవలం స్మారక చిహ్నాలు మాత్రమే కాదు జీవించి ఉన్న వారి కుటుంబాల నేపథ్యం అని స్పష్టం చేయడం.

1817 సాయుధ తిరుగుబాటులో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిన బక్షి జగబంధు, రిండో మాఝి, లక్ష్మీ పాండా సహా ఒడిశాలోని పైకా తిరుగుబాటు వీరుల గౌరవార్థం వారి కుటుంబాలను ఆయన సత్కరించారు.

షహీద్ వీర్ నారాయణ్ సింగ్ వారసులను కలిసిన ప్రధానమంత్రి మోదీ వారితో ప్రత్యక్షంగా సంభాషించారు... వారి శ్రేయస్సును గురించి అడిగి తెలుసుకున్నారు... వారి సహకారం సదా గుర్తుండిపోయేలా చేశారు.

బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి మోదీ... బిర్సా ముండా, సిడో ముర్ము, కన్హు ముర్ము, ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు భరోసా కల్పించారు. దేశవ్యాప్తంగా గిరిజన వర్గాలకు మద్దతునివ్వడం పట్ల ప్రభుత్వ నిబద్ధతను స్పష్టం చేశారు.9 గిరిజన అమరవీరుల కుటుంబాలతో మమేకం కావడం ద్వారా ప్రధానమంత్రి చరిత్రతో మానవ సంబంధాన్ని అనుసంధానించారు. గిరిజన నాయకుల త్యాగాలు భారత గుర్తింపును రూపొందిస్తూనే ఉన్నాయని బలంగా చాటారు.

### స్మారక చిహ్నాలు, బహిరంగ ప్రదేశాలు:

వారసత్వంతో సమీకృతం

ప్రధానమంత్రి మోదీ దార్శనికతకు అనుగుణంగా భారత గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యసాహసాల గాథలు దేశవ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చాయి. 2016లో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి ప్రకటించిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం ప్రణాళిక 10 రాష్ట్రాల్లో 11 మ్యూజియంల ఏర్పాటును ఆమోదించింది.



వారి నాయకత్వం, పోరాటస్ఫూర్తిని గౌరవించే ప్రదేశాలుగా వాటిని భావి తరాలకు అందుబాటులోకి తెస్తోంది. ఇప్పటి వరకు మూడు మ్యూజియంలు ప్రారంభమయ్యాయి:

భగవాన్ బిర్సా ముండా స్మారక ఉద్యానవనం–స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం, రాంచీ

బాదల్ భోయ్ రాష్ట్ర గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం, చింద్వారా

రాజా శంకర్ షా – కున్వర్ రఘునాథ్ షా స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం, జబల్‌పూర్

జబల్‌పూర్‌లో వీరాంగన రాణి దుర్గావతి స్మారక చిహ్నం – ఉద్యానవన ఏర్పాటు పనులకూ ప్రధానమంత్రి భూమి పూజ చేశారు.

రాణీ మా గైడిన్లియు గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం ఆమె వారసత్వాన్ని గౌరవించేలా అభివృద్ధి చేస్తున్నారు.

ఈ జ్ఞాపకాలను కొనసాగిస్తూ... రాయ్‌పూర్‌లో షహీద్ వీర్ నారాయణ్ సింగ్ పేరు మీద గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రతో దేశంలోని మొట్టమొదటి డిజిటల్ మ్యూజియంను ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా పౌరులు, విద్యార్థుల కోసం వారి గొప్పతనాన్ని తెలియజేసే కథలు, కళాఖండాలను అక్కడ అందుబాటులో ఉంచుతున్నారు.

ఈ భౌతిక, డిజిటల్ రూపాల్లో గల స్మారక చిహ్నాల ద్వారా గిరిజనుల ధైర్యసాహసాలు ఇప్పుడు భారత సాంస్కృతిక, పౌర చరిత్రలో భాగమయ్యాయి. ఇవి తరతరాలు వారి వారసత్వాన్ని గౌరవించడానికి, ముందుకు తీసుకెళ్లడానికి స్ఫూర్తినిస్తాయి.

### బహిరంగ ప్రదేశాలు:

గిరిజన వీరులకు గౌరవం

దేశంలోని బహిరంగ స్థలాలు గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల వారసత్వాన్ని ప్రతిబింబించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్యలు చేపట్టారు.

భోపాల్‌లోని రాణి కమలాపతి రైల్వే స్టేషన్ గోండ్ రాణి చరిత్రను చిరస్మరణీయం చేస్తుంది.

జననాయక్ తాంత్యా భిల్ స్టేషన్, తాంత్యా మామా భిల్ విశ్వవిద్యాలయం బ్రిటిష్ పాలనను ప్రతిఘటించిన భిల్ యోధుల గొప్పతనాన్ని గుర్తుచేస్తాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలో అల్లూరి సీతారామ రాజు 30 అడుగుల కాంస్య విగ్రహం రంపా తిరుగుబాటు సమయంలో ఆ మహనీయుని నాయకత్వ ప్రతిభను చాటిచెబుతుంది.

అదేవిధంగా జార్ఖండ్‌లోని రాంచీలో బిర్సా ముండా విగ్రహాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. ఉల్గులన్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆ గిరిజన వీరుని గౌరవార్థం ఈ విగ్రహం ఏర్పాటు చేశారు.

గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బిర్సా ముండా జన్ జాతీయ గౌరవ్ ఉపవనాలు గిరిజన వీరులకు అందించే నివాళులను... ఆయా గిరిజన సమాజాలు, సందర్శకుల కోసం సజీవ వారసత్వ ప్రదేశాలుగా మారుస్తున్నాయి.

ఈ కార్యక్రమాల ద్వారా స్మారక చిహ్నాలు, స్టేషన్స్, విశ్వవిద్యాలయాలు, మ్యూజియంలు గిరిజన వీరుల జ్ఞాపకాలను చిరస్మరణీయం చేస్తున్నాయి.

### గిరిజన చరిత్రకు ప్రాణం:

పుస్తకాలు, కామిక్స్, డిజిటల్ కథలు

భారత్ తన గిరిజన స్వాతంత్ర్య సమరయోధులను గుర్తుంచుకునే విధానాన్ని ప్రధానమంత్రి మోదీ పూర్తిగా మార్చారు... వారి కథలు ప్రతి తరానికి చేరేలా చర్యలు చేపట్టారు. ఆది శౌర్య ఇ–పుస్తకం ద్వారా 150 సంవత్సరాలకు పైగా గిరిజన పోరాట గాథను డిజిటల్‌గా వివరిస్తుండగా ...

స్ఫూర్తిదాయక భారత గిరిజన వారసత్వం పేరుతో కాఫీ–టేబుల్ పుస్తకం గిరిజన కళలు, సంస్కృతి, స్వాతంత్ర్య పోరాటంలో వారి భాగస్వామ్యాన్ని భావి తరాలకు అందిస్తుంది.

అమర్ చిత్ర కథతో అభివృద్ధి చేసిన "గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు" పేరు గల హాస్య సంకలనం సృజనాత్మక స్పర్శను జోడిస్తూనే... 20 మంది గిరిజన వీరుల జీవితాలను ఆకర్షణీయంగా వివరిస్తుంది.

### చిరస్మరణీయ నివాళి: నాణేలు, స్టాంపులు, ఉపవనాలు

పైకా తిరుగుబాటును గుర్తుచేస్తూ ప్రధానమంత్రి మోదీ స్మారక నాణేలు, స్టాంపులను విడుదల చేశారు.

బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా దేశ జ్ఞాపకాల్లో ఆయన వారసత్వాన్ని సుస్థిరం చేస్తూ ఒక నాణేన్ని ప్రధానమంత్రి విడుదల చేశారు.

వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన నాగా స్వాతంత్ర్య సమరయోధురాలు రాణీ గైడిన్లియు స్మారకార్థం నాణెంను ఆయన విడుదల చేశారు.

### ముగింపు:

విస్మరణ నుంచి చరిత్రకు కేంద్రంగా చరిత్రలో తగిన స్థానం లభించని గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు ప్రధానమంత్రి మోదీ హయాంలో భారత చరిత్రలో ప్రధాన వ్యక్తులుగా తగిన గుర్తింపు లభించింది.

బిర్సా ముండా, షహీద్ వీర్ నారాయణ్ సింగ్, గోవింద్ గురు, సిద్ధు–కన్హు, రాణి గైడిన్లియు, అల్లూరి సీతారామ రాజు సహా అనేక మంది ఇతర గిరిజన వీరుల వారసత్వం ఇప్పుడు సంరక్షణతో.. తగిన గుర్తింపుతో భవిష్యత్ తరాలకు అందుబాటులోకి వచ్చింది. భారత్ ఇప్పుడు కేవలం ఆ నాయకులను మాత్రమే కాకుండా వారి పోరాటం వెనక ఉన్న వ్యక్తులను, వారి కుటుంబాలను, సమాజాలను, అలాగే దేశానికి స్వేచ్ఛను ప్రసాదించిన వారి పోరాట స్ఫూర్తిని చిరస్మరణీయం చేస్తుంది.

## జెడ్పీహెచ్ఎస్ డిగ్వాల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- పిల్లలే మన దేశ భవిష్యత్తు, ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యం ఉండాలి...**

**- మండల విధాధికారి జాకీర్ హుస్సేన్...**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 14:**

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల పరిధిలోని డిగ్వాల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నేటి (14-11-2025) బాలల దినోత్సవాన్ని మహత్తరంగా, ఆనందభరితంగా నిర్వహించారు. భారత మొదటి ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి మొహమ్మద్ జాకీర్ హుస్సేన్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పిల్లలే మన దేశ భవిష్యత్తు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యం ఉండాలి. ఆ లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడి పని చేయడం



అవసరం. వైఫల్యాలు విజయానికి తొలి మెట్లు. కష్టకాలంలో ధైర్యం కోల్పోవద్దు, ఆత్మవిశ్వాసమే విజయానికి బలమని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, చిన్నపాటి నాటికలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పండిట్ నెహ్రూను స్మరించి ఘన నివాళులర్పించారు. విద్యార్థుల



కోసం క్రీడా పోటీలు, ఆటలు నిర్వహించగా విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారందరికీ మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాంచంద్ర, భీమ్, వంశీ, మేకల శ్రీనివాస్, అశ్విని, లలిత, భార్గవి, చంద్రశేఖర్, అరిఫ్, ఆనంద్, బద్రుద్దీన్, బి.జి. విజయలక్ష్మి, మాధవి, వసుధ, కవిత, ఉమాదేవి, జనపతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్యం భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం

**తూప్రాన్ ఆర్ట్స్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**

తూప్రాన్, వెలుతురు నవంబర్ 14:

బాల్యం ప్రతి మనిషి జీవితంలో భగవంతుడు ప్రసాదించిన అమూల్యమైన వరం అని, అభం శుభం తెలియని పసి మనసులు పూతోటలో మొదటి పరిమళాన్ని వెదజల్లే పువ్వులంత పవిత్రం అంటూ ఈ భావాన్ని ప్రతిబింబిస్తూ తూప్రాన్‌లోని ఆర్ట్స్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ ప్రాంగణంలో బాలల దినోత్సవాన్ని నవంబర్ 14న ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ స్మార్ట్ ప్లే







స్కూల్ యజమాని సైనతూ హుసేన్ మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటాము. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకునే పద్ధతి ఆయనకు ఉన్న ప్రేమ, బాంధవ్యానికి నిదర్శనం అని అన్నారు. పిల్లలు ప్రేమతో ఆయన్ను 'చాచా నెహ్రూ' అని పిలుచుకునేవారూ అని తెలిపారు. పిల్లలు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రమాదేవి, రామలక్ష్మి, షకీలా, మౌనిక, తోపాటు విద్యార్థి సి.అర్. హనీశ్వర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- జహీరాబాద్ రూరల్ ఎస్.ఐ కాశీనాథ్...**



**జహీరాబాద్, వెలుతురు నవంబర్ 14:** నేడు జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ ఎస్.ఐ యం. కాశీనాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రాజీ సాధ్యమైన కేసులను ఈ నెల 15వ తేదీన జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని పిర్యాదుదారులు మరియు కక్షిదారులు ముందుకు రావాలన్నారు. చిన్న చిన్న విషయాలకు కోర్టుల్లో కేసులు పెట్టడం వల్ల కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు, మానసిక శాంతి నష్టపోతున్నట్టు పేర్కొన్నారు. ఈ సమస్యల్ని రాజీ ద్వారా పరిష్కరించుకోవడం ఇరు వర్గాలకు మేలు చేస్తుందని, విన్ – విన్ విధానంలో ఇరు పక్షాలకూ న్యాయం చేకూరుతుందని ఎస్.ఐ తెలిపారు. స్పెషల్ లోక్ అదాలత్‌ల ఉద్దేశ్యం ప్రజలకు త్వరితగతిన, ఖర్చు లేకుండా, సౌహార్దపూర్వకంగా న్యాయం అందించడమేనని ఆయన వివరించారు. కాబట్టి వివాదాలు, అపార్థాల కారణంగా పెండింగ్‌లో ఉన్న కేసులు ఉన్న కుటుంబాలు, వ్యక్తులు ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను ముగించుకోవాలని సూచించారు.

## సంస్కృత విశ్వవిద్యాలయ ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 14:**

కొల్చారంలో సంస్కృత విశ్వవిద్యాలయ ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలంగాణ జన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కవిత శుక్రవారం కొల్చారం మండలాన్ని సందర్శించారు. శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దర్శనం కోసం వచ్చిన ఆమె మండల పరిధిలోని పోతన శెట్టిపల్లి ఏడుపాయల టి జంక్షన్ వద్ద ఆగారు. ఈ సందర్భంగా పలువురు మండలం నాయకులు, మీడియా ప్రతినిధులు, పెద్దలతో మాట్లాడారు. బి ఆర్ ఎస్ హయాంలో మండల కేంద్రమైన కొల్చారంలో మల్లినాథ సూరి విశ్వవిద్యాలయ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన ప్రకటనను ఆమె ప్రస్తావించారు. విశ్వవిద్యాలయ ఏర్పాటుకై కేటాయించిన స్థలం ఎక్కడ ఉందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మల్లీనాథ సూరి సంస్కృత విశ్వవిద్యాలయ ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు జాగృతి నాయకులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్గి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 14 :**

నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండల పరిధిలోని ఎస్గి గ్రామ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచారు బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగప్ప ఏర్పాటు చేసిన బాలల దినోత్సవం కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్,మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు హీనా బేగం ప్రసంగిస్తూ ప్రథమ ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పురస్కరించుకొని బాలల దినోత్సవం జరుపుకుంటాం పిల్లలంటే అమితమైన ప్రేమ కలిగిన నెహ్రూ గారిని స్మరించుకుంటూ వారి ఆశయాల ప్రకారం పిల్లల హక్కులు, విద్య, ఆరోగ్యం, అబివృద్ధి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మనం వేసే ప్రతీ అడుగు మన పిల్లలకు మార్గదర్శకం కావాలి,మనం చేసే ప్రతీ పని వారిని ఒక చక్కని సమాజం దిశగా నడిపించాలి,చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నగప్పా ,పాధ్యాయులు రేణుకా , గ్రామస్తులు రమేష్ దేగుల్వాడే,జట్టే ఈశ్వర్,సురేఖ,పండరి,పాఠశాల సిబ్బంది ఆశ బి , సలీమా బేగం, విద్యార్థులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా దీపోత్సవం

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 14 :**

సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ పట్టణంలోని శిరిడి సాయి ఆలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన దీపోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. కార్తీకమాసం పురస్కరించుకునే ఆలయ నిర్వాహకులు శివపార్వతుల కళ్యాణం, కార్తీక దీపోత్సవం కార్యక్రమం బ్రహ్మశ్రీ మోహన్ జ్యోషి పురోహిత బిందం



ఆధ్వర్యంలో.. నిర్వహించగా కొండాపూర్ ఆశ్రమ పితాధిపతి సంఘం మహారాజ్, శ్రీ



పంతులు, ఎమ్మెల్యే సంజీవరెడ్డి అనుపమ దంపతులు,మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, గుర్రపు మచ్చేందర్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పోచాపూర్ భజ బృందం భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# డబ్బు కంటే మనోధైర్యం గొప్పది

**కావాల్సినంత డబ్బులు ఉండీ మనోధైర్యం కోల్పోయి 49 ఏళ్లకే అర్ధాంతరంగా కన్నుమూసిన నా స్నేహితుడి జీవిత కథ ఇది!**

**నా స్నేహితుని మాదిరిగా ఎవరుకూడా జీవితానికి ఈవిధమైన ముగింపు పలకకూడదనే ఈ ప్రయత్నం.**

**అన్నా నన్ను బతికించు.. నేను బతుకుతానారా.. డాక్టర్లు ఏమంటున్నారు.**

**ఇవీ నా స్నేహితునికి ఆఖరి మాటలు!**

1996 గవర్నమెంట్ సిటీ కాలేజ్ డిగ్రీ మొదటి సంవత్సరం నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండలం తంగెడిపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ కృష్ణంరాజు గౌడ్‌తో ఏర్పడిన స్నేహం 2025 నవంబర్ 7వ తేదీ మధ్యాహ్నం 1.56కు వాడు కన్నుమూసే సమయం వరకు అలాగే కొనసాగింది. వాడు నేను వనస్థలిపురం–దిల్‌షుక్ నగర్ ఒకే ప్రాంతం నుంచి కాలేజీకి వెళ్లిరావడం మా ఇద్దరు కుటుంబాల నేపథ్యం ఒకటి కావడం మా మధ్య ఆ స్నేహం మరింత పెరిగింది. అది ఎంతవరకంటే ఒక్కరికి కూడా సరిపోని భోజనాన్ని ఇద్దరం ఒకే కంచం సరిపెట్టుకునేవాళ్లం. డిగ్రీ పూర్తయిన మూడు సంవత్సరాల తర్వాత వాడు ఫైనాన్స్ సంస్థలో కలెక్షన్ బాయ్‌గా నేను జర్నలిజంలో చేరడం జరిగింది. అక్కడ నుంచి వృత్తిరీత్యా ఇద్దరి దారులు వేరైనా మా స్నేహం మరింత బలపడింది.

మనో ధైర్యం, ఆత్మ విశ్వాసం, అంకితభావం, పట్టుదల, నిజాయితీ, నిబద్ధత అన్ని లక్షణాలు పుష్కలంగా ఉన్న నా స్నేహితుడు కలెక్షన్ బోయ్ నుంచి సొంతంగా ఫైనాన్స్ వ్యాపారం ప్రారంభించి కేవలం పది సంవత్సరాలలో అందరూ ఆశ్చర్యపోయేలా తన ఫైనాన్స్ వ్యాపారంలో స్థిరపడ్డాడు.

2005 మేలో వాడి వివాహం, నవంబర్‌లో నా వివాహం జరిగాయి. వాడికీ మొదటగా ఒక కూతురు, తర్వాత ఒక కొడుకు నాకు కూడా అంతే. వివాహం జరిగి పిల్లలు పుట్టి వాళ్లు పెద్దవారై వాడి కూతురు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం, కొడుకు టెన్త్ క్లాస్, నా కూతురు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం, కొడుకు 9వ తరగతి వచ్చినా కూడా మా స్నేహంలో ఎలాంటి మార్పు లేదు.

మేం ఎవరి వృత్తిలో వారు పనిచేసుకుంటూ వారంలో ఒకటి రెండు సార్లు, నెలలో కనీసం రెండు ఆదివారాలు గాని మేం కలవని రోజుండక పోయేది. రాజు అంటే రమేష్.. రమేష్ అంటే రాజు అనేలా మా స్నేహాన్ని ప్రతి ఒక్కరూ ప్రశంసించేవారు.
మా మధ్యలో ఎలాంటి దాపరికాలు ఉండేవికావు.

మా జీవితాలు ఈ విధంగా సాఫీగా హ్యాపీగా సాగుతున్న సమయంలో నా స్నేహితుడు మనోధైర్యాన్ని కొల్పోయి నన్నుఒంటిరి వాడిని చేసి వెళ్లిపోయాడు.

ఏ మనోధైర్యంతో తన వ్యాపారంలో విజయవంతమయ్యాడో ఆ మనోధైర్యాన్ని కోల్పోయి ఎలాంటి దాపరికాలు లేని మా స్నేహంలో తన ఆరోగ్య సమస్యను దాచిపెట్టి అర్ధాంతరంగా ఈ లోకాన్ని విడిచిపెట్టిపోయాడు .

కేవలం నెలరోజుల్లో మా అందరికీ దూరమయ్యాడు.

అక్టోబర్ 6వ తేదీన నా స్నేహితుడు నేను కలిసి వాడి కారులోనే నేను డ్రైవింగ్ చేసుకుంటూ హిమాయత్ నగర్ లోని ఓ డయాగ్నోస్టిక్ సెంటర్ లో ఎమ్ ఆర్ ఐ స్కాన్ తీయించాం.

మరుసటి రోజు ఫ్యామిలీ డాక్టర్‌తో కలిసి 7వ తేదీన మాదాపూర్ లోని యశోద హాస్పిటల్ లో చూపించుకోవడం జరిగింది.
ఆరోజు వాడిని పరీక్షించిన డాక్టర్ వాడి ఆరోగ్యంపై ఒక అనుమానం వ్యక్తం చేశారు.

ఆ తర్వాత నాలుగు రోజులకు బయాప్సీ పరీక్ష నిర్వహించగా వెన్నుపూసకు స్పైనల్ టీబీ ఉందని ఒక బాంబులాంటి వార్త డాక్టర్ చెప్పారు.

ఆరు నుంచి 9 నెలలు ట్రీట్ మెంట్ తీసుకుంటే తగ్గిపోతుందని కూడా చెప్పారు. కానీ వాడు ఇక్కడే మనోధైర్యం కోల్పోయాడు. వాస్తవ పరిస్థితిని నాకు గానీ ఇంట్లో కుటుంబ సభ్యులకు గానీ చెప్పలేదు. పైగా రమేష్‌కు చెప్పవద్దని డాక్టర్‌కు చెప్పాడు.

రోజూ నాకు ఫోన్ చేసే నా మిత్రుడు అప్పటి నుంచే నాకు ఫోన్ చేయడం మానేశాడు. ఏ చిన్న అవకాశం ఉన్నా నన్ను కలవడానికి ఇష్టపడే నా మిత్రుడు అప్పటి నుంచి నన్నుకలవలేదు. ఈ నెల రోజుల వ్యవధిలో ఒకే సారి మాత్రమే కలిశాడు.
నేను కలవడానికి వస్తానంటే కూడా ఏవో సాకులు చెప్పేవాడు. నేను కాల్ చేసిన ప్రతి సందర్భంలోనూ ముభావంగా మాట్లాడేవాడు. వెన్నుపూస నొప్పేకదా తగ్గిపోతుందని ఎందుకు టెన్షన్ పడుతున్నావ్, రెస్ట్ తీసుకుంటే సరిపోతుందికదా అని ధైర్యం చెప్పేవాడిని. ఇంట్లో పడుకుని రెస్ట్ తీసుకోవడం నాతోని కాదు. దానికంటే చనిపోవడం బెటర్ అనే వాడు.



## తుది ఘడియలు.. చివరి రోజు

నవంబర్ 6వ తేదీ ఉదయం 8 గంటలకు స్కూల్‌కి వెళుతున్న తన కుమారునికి ఎప్పటిలాగే బాయ్ చెప్పాడు. తన చావును ముందే రాసుకున్న నా స్నేహితుడు ఇంట్లోనుంచి 9 గంటలకు బయటకు వెళ్లేటప్పుడు తన వంటిపై ఉన్న బంగారు వస్తువులను, వాచ్, పర్స్‌ను ఇంట్లోనే వదిలి వెళ్లిపోయాడు. ఆ తర్వాత గమనించి ఎందుకు ఇవన్నీ ఇంట్లో ఎట్టావని తన భార్య ఫోన్ చేసింది. మర్చిపోయాను మధ్యాహ్నం లంచ్‌కు వస్తానుకదా .. అప్పుడు పెట్టుకుంటానని చెప్పాడు. ఎందుకు నువ్వు ఒక్కనివే వెళ్తున్నావ్ అని అడిగితే లేదు..ఫ్రెండ్‌ను తీసుకువెళ్తున్నానని చెప్పాడు. దారిలో స్నేహితుడు శ్రీశైలం తనతోపాటు చౌటుప్పల్ వస్తానంటే కూడా తీసుకెళ్లలేదు.

10.56కు నేను నా మిత్రునికి ఫోన్ చేశాను. చౌటుప్పల్ వెళ్తున్నానని దారిలో ఉన్నానని చెప్పాడు. దాదాపు 16 నిముషాలు మాట్లాడాడు కానీ ఎందుకు వెళ్తున్నావు అంటే చిన్న పనిమీద అని చెప్పాడు. మా 30 ఏళ్ల స్నేహంలో మొదటిసారి వాడు ఎందుకు వెళ్తున్నాడో చెప్పలేదు. వాడు చనిపోయిన తర్వాత తతెలిసింది.. ఈ లోకాన్ని విడిచి వెళ్లడానికి వాడు ముందుగానే సిద్ధమయ్యాడని. వారం రోజుల నుంచి గడ్డిమందు తెమ్మని తన పొలాన్ని చూసుకునే వ్యక్తికి రోజూ ఫోన్ చేశాడని తెలిసింది.

ఒంటి గంట ప్రాంతంలో రెండు థమ్స్ అప్ లు కొనుక్కొని పొలం వద్దకు వెళ్లి అక్కడ పనిచేసే వ్యక్తితో క్వారైడ్ అనే గడ్డి మందును తెప్పించుకున్నాడు. అప్పటికి ఒక థమ్స్ అప్ తాగేశాడు. కారులో కూర్చొని మిగిలిన ఒక థమ్స్ అప్‌లో ఈ మందును కలుపుకొని తాగేశాడు. కొద్దిసేపు కార్లోనే రెస్ట్ తీసుకున్నాడు. అంతకు ముందు తన అల్లారు ముద్దుల బిడ్డ కు ఫోన్ చేసి తిన్నావా ? ఏమీ చేస్తున్నావు అని ఒక నిమిషం మాట్లాడారు. ఇంకా తినలేదు బిడ్డా తింటాను అని సమాధానం చెప్పాడు. మందు తాగిన తర్వాత తన ఊరిలోని చిన్నప్పుడు తాను గడిపిన ప్రాంతాల్లో కొద్దిసేపు నిలబడ్డాడు. ఆ తర్వాత స్వయంగా డ్రైవింగ్ చేసుకుంటూ నాలుగైదుసార్లు కారు ఆపుకొని వామ్టింగ్స్ చేసుకున్నాడు. ఏరోజు ఎక్కడికి వెళ్లినా ఇంటికెళ్లి ఫ్రెష్ అయి ఆఫీసుకు వచ్చే నా స్నేహితుడు ఆరోజు నేరుగా ఆఫీసుకు వెళ్లిపోయాడు. 6 గంటల సమయంలో కలెక్షన్ బాయ్ వచ్చి వాడి పరిస్థితిని చూసి ఎందుకన్నా అలా ఉన్నావ్ , తినలేదా ఇంటికి పోలేదా అని అడిగితే లేదురా అని చెప్పాడే తప్ప మందు తాగిన విషయం చెప్పలేదు. బాయ్ వెళ్లిపోయిన తర్వాత వాళ్ల అన్నకు ఫోన్ చేసి నొప్పి ఎక్కువ అవుతుంది. నన్ను హాస్పిటల్‌కు తీసుకుపో అని చెప్పాడు. వాళ్ల అన్న వచ్చాక తాను మందు తాగిన విషయం చెప్పి అన్నా నువ్వు చెప్తే వినలేదు..నేను తప్పు చేశాను. నన్ను ఎలాగైనా బతికించు అని ప్రాధేయపడ్డాడు.

కామినేని హాస్పిటల్‌కు తీసుకువచ్చి నాకు ఫోన్ చేసిన పది నిముషాల్లో నేను అక్కడికి చేరుకున్నాను.





దాదాపు 7.15 గంటల ప్రాంతంలో నేను వెళ్లే సమయానికి ఎమర్జెన్సీ వార్డులో డాక్టర్లు చికిత్స ప్రారంభించారు. కొంచెం ఇబ్బంది పడుతున్నా ఏక్టివ్‌గానే ఉన్నాడు. ఎందుకురా ఇలా చేశావ్ అని బాధతో కూడిన కోపంతో అడిగినప్పుడు ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య నా చెప్పిన మాటలు...

నడుం నొప్పి తట్టుకోలేక అక్కడ గడ్డి మందు కనిపించడంతో తాగేశానని చెప్పాడు. ( అప్పుడు కూడా నా స్నేహితుడు నాకు అసలు విషయం చెప్పలేదు) . ఆ తర్వాత వచ్చిన తన భార్య పిల్లలను లోపలికి తీసుకువెళ్లాను. వాళ్లతో కూడా ఏమీ కాదని ధైర్యం చెప్పి పంపించాడు. ఆ తర్వాత ఐసీయూకు తరలించారు.

## పిడుగులాంటి వార్త

రాత్రి 11 గంటల ప్రాంతంలో చికిత్స పొందుతున్న ఐసియూలో డాక్టర్లతో నేను మాట్లాడుతున్నాను. సరిగ్గా 20 మీటర్ల దూరంలో బెడ్‌పై నా స్నేహితుడు కనిపిస్తున్నాడు. ఈ మందు తాగిన ఎవరు కూడా 99 శాతం బతకడానికి అవకాశం ఉండదని డాక్టర్లు పిడుగులాంటి వార్త చెప్పారు. ఒక్క సారిగా నా కాళ్లు వణికాయి. డాక్టర్ల మాటలతో నేను నాస్నేహితుని వైపు చూశాను. ఆ సమయంలో ఏం చేయాలో అర్థం కాని శూన్య పరిస్థితి నాది.

నాస్నేహితుడ్ని బతికించుకోవడానికి ఇంకా మంచి ట్రీట్ మెంట్ కోసం ఎక్కడైనా వెళ్లడానికి మేము సిద్ధమని డాక్టర్లకు చెప్పాను. కానీ అప్పుడు వారు రిపోర్ట్‌లు చూపించారు. అప్పటికే కిడ్నీ డ్యామేజీ అయింది. పల్స్ రేటు పడిపోతోంది. అన్ని వివరాలు నా ముందుంచారు. ఆ సమయంలో వాడి అన్నకూడా నా పక్కనే ఉన్నారు. అప్పుడు నా వైపు చూసిన నా స్నేహితుని వద్దకు నేను వెళ్లాను. 30 ఏళ్ల స్నేహానికి ముగింపు పలకబోతుందని తెలిసి నేను ఏమీ కాదులే అని నువ్వు ఆంజనేయ స్వామి భక్తునివి ఆ స్వామే నిన్ను రక్షిస్తాడు అని చెప్పిన మాటలకు నేను బతుకుతానంటావా అంటూ నావైపు దీనంగా చూశాడు. కానీ అప్పటికే జరగవలసిన నష్టం జరిగిపోయింది.
నేను ఐసీయూ నుంచి బయటకు వచ్చినప్పుడు అక్కడే ఉన్న ఫ్యామిలీ డా. శ్రీనివాస్ రెడ్డి తో అసలు విషయం చెప్పినప్పుడు రాజుకు స్పైన్ టీబీ ఉందని ఆయన మరో బాంబ్ లాంటి వార్త చెప్పాడు. . ఇంతటి సీరియస్ విషయాన్ని వాడు ఎందుకు నా వద్ద దాచాడననే ప్రశ్న ఇప్పటికీ తొలచివేస్తుంది.

**ఈ ప్రశ్నకు సమాధానం ఎప్పటికీ దొరకపోవచ్చు.... రహస్యమే ఇంకా....**

**మరుసటి రోజు నవంబర్ 7వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు నాతోపాటు స్నేహితుడు శ్రీశైలం ఐసీయుకి వెళ్లి వాడిని ఎన్నిసార్లు పిలిచినా కూడా పలకలేదు.**

**మధ్యాహ్నం 1.56 గంటలకు ఈ లోకం విడిచివెళ్లిపోయాడు.**

**చివరకు తనకు వచ్చిన జబ్బును ఆప్తులకు చెప్పకపోవడం , మనోధైర్యం కోల్పోవడం, తనను ఈ లోకానికి దూరం చేసింది.**

**ఎవరైనా ఏ ఆపద వచ్చినా ఏ కష్టం వచ్చినా మన అనుకున్నవారికి చెప్పుకోవాలి. ఇలాంటి పరిస్థితి ఇంకొకరికి ఎదురు కావద్దని ఈ జరిగిన కథను మీముందు ఉంచుతున్నాను.**

**నేను బతుకుతానారా.. డాక్టర్లు ఏమంటున్నారు.. ఇవీ నా స్నేహితునికి ఆఖరి మాటలు!**

**ఇప్పటికీ ఇవే మాటలు నా చెవిలో మార్మోగుతున్నాయి. ఆ మాటలే కాదు వాడి చిరునవ్వు, వాడి రూపం ఇంకా నా కళ్లముందు కదలాడుతున్నాయి.**

**వాడి జ్ఞాపకాలు నన్ను అనుక్షణం వెంటాడుతున్నాయి. ఎన్ని జన్మలకైనా వాడు నేనూ మిత్రులుగానే పుట్టాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..**

**- మేడిశెట్టి రమేష్**



## జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారు

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులందరం సమష్టిగా పని చేశాం**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనకు పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ఓటర్లకు ధన్యవాదాలు**
**- రహ్మత్ నగర్ డివిజన్ ప్రజలు ఇచ్చిన మాట ప్రకారం భారీ మెజార్టీ ఇచ్చారు, వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు**
**- సినిమాటోగ్రఫీ మంత్రిగా నా పిలుపు మేరకు మద్దతు పలికిన సినీ కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు**
**- నా ప్రతి సూచన పాటిస్తూ పోల్ మేనేజ్మెంట్లో సమన్వయంతో పనిచేసి ఓట్లు రాబట్టిన కాంగ్రెస్ శ్రేణులకు అభినందనలు**
**- ఘన విజయం సాధించిన మా అభ్యర్థి నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు**
**- మరో పదేళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందనేందుకు ఈ ఫలితాలే నిదర్శనం**
**- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:
జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఘన విజయం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులందరం సమష్టిగా పని చేసి ఉప ఎన్నికల్లో విజయం సాధించామని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసిన వారికి అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రజలు ఆశీర్వదించారని తెలిపారు.దముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనకు పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ఓటర్లకు ధన్యవాదాలు తెలుపుతూ..తనకు ప్రచార సమయంలో రహ్మత్ నగర్ డివిజన్ ప్రజలు ఇచ్చిన మాట ప్రకారం భారీ మెజార్టీ ఇచ్చారనీ,వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా తన పిలుపు మేరకు కాంగ్రెస్ కు పూర్తి మద్దతు పలికిన సినీ కార్మికులకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బూత్ ల వారిగా వరుస సమీక్షలు నిర్వహించి..తాను చేసిన ప్రతి సూచన పాటిస్తూ.. పోల్ మేనేజ్మెంట్లో సమన్వయంతో పనిచేసి ఓట్లు రాబట్టిన కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఎన్ని ఆరోపణలు చేసిన,రౌడీ అంటూ ఎంతో అవమానించిన ధైర్యంగా నిలబడి ఘన విజయం సాధించిన మా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు అని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తాను ఇదివరకే చెప్పానని,మా అభ్యర్థి 20వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుస్తాడని,మరో పదేళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందనేందుకు ఈ ఫలితాలే నిదర్శనమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమమే నవీన్ యాదవ్ ను గెలిపించింది

**- జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు**
**- ఈ గెలుపు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అంకితం**
**- జూబ్లీహిల్స్ తీర్పుతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి సెలవు చెప్పారు**
**- రానున్న రోజుల్లోను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన**
**- టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



నిజామాబాదు వెలుతురు నవంబర్ 14:
జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉప ఎన్నిక విజయం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, నేతకు ఈ గెలుపు అంకితం చేస్తున్నానని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో స్థానం లేదని మరోసారి రుజువైందని, పార్లమెంట్ ఎన్నికల్లోనే ప్రజలు గుండు సున్నాతో బీఆర్ఎస్ భవిష్యత్తును ఖరారు చేశారని పేర్కొన్నారు. బీసీ బిడ్డ నవీన్ యాదవ్‌ను గెలిపించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, నాయకులు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషికి నిదర్శనమని మహేష్ గౌడ్ అభినందించారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రజలు సంతృప్తి చెంది భారీ మెజార్టీతో కాంగ్రెస్‌ను గెలిపించారని తెలిపారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల మాదిరిగానే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు స్పష్టమైన మద్దతు ఇచ్చి ప్రతిపక్షాలకు చెంపపెట్టు వంటి తీర్పు ఇచ్చారని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ విజయం GHMC ఎన్నికలకు నాంది పలుకుతూ, రానున్న GHMC ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100కు పైగా సీట్లు గెలవడం ఖాయమని, కనీసం పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో కొనసాగే అవకాశం ఉందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఈ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న బీజేపీకి జూబ్లీహిల్స్ ప్రజలు గట్టి హెచ్చరిక ఇచ్చారని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సఫలమయ్యారని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే విజయం

**- అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారు -మంత్రి జూపల్లి**
**- విజయం సాధించిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు, అభినందనలు**
**- కష్టపడి పని చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు**
**- ఎర్రగడ్డ డివిజన్ లో భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు హృదయ పూర్వక దన్యవాదాలు**
**- బీఆర్ఎస్ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మలేదు**
**- అడ్డగోలు కూతలు కూసిన బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు కర్రు కాల్చివాత పెట్టారు**
**- స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ భూస్థాపితం కావడం ఖాయం**

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన ఘన విజయం పట్ల మంత్రి జూపల్లి కృష్ణారావు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారనడానికి ఈ ఎన్నికల నిదర్శనమనిఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఎజెండాకు ఈ ఎన్నికల ద్వారా ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియజేశారని చెప్పారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి ప్రజలు మరింత ప్రోత్సాహం ఇచ్చారని తెలిపారు. మెన్నటి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలైన ఇవాల్టి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికైనా రేపటి స్థానిక సంస్థల ఎన్నికలైనా కాంగ్రెస్ దే గెలుపని స్పష్టం చేశారు. భారీ విజయం సాధించిన నవీన్ యాదవ్ కు మంత్రి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఫలితాల సరళితో బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మలేదని తేటతెల్లమైందని చెప్పారు. అధికారం కోసం అడ్డగోలు కూతలు కూసే ఆ పార్టీలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టారని అన్నారు. వాపును చూసి బలుపని విర్రవీగిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. పదేండ్ల అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రానికి, జూబ్లీహిల్స్ నియజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిలేదని ప్రజలే తీర్పు చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీయే తెలంగాణకు శ్రీ రామ రక్ష అని ప్రజలు మరోసారి నిరూపించారని అన్నారు. ఈ గెలుపు ఇచ్చిన ఉత్సాహంతో ప్రజాసేవలో




మరింత ఉత్సాహంగా పనిచేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అండగా ఉందనే నమ్మకంతోనే ప్రజలు జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ భారీ మెజార్టీ కట్టబెట్టారని, ఇంతటి ఘనవిజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు ముఖ్యంగా ఎర్రగడ్డ డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. తాను ఇంచార్జ్‌గా ఉన్న ఎర్రగడ్డ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు అహర్నిషలు కృషి చేసిన ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ చైర్మన్లు, కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నేతలకు అభినందనలు, దన్యావాదాలు తెలియజేశారు.

# నేడు రామోజీలో ఎస్ఎస్ఎంబీ29' మూవీ ఈవెంట్

## పాస్ ఉంటేనే రావాలన్న దర్శకుడు రాజమౌళి



మహేశ్‌బాబు కథానాయకుడిగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో భారీ యాక్షన్ అడ్వెంచర్ తెరకెక్కుతున్న 'ఎస్ఎస్ఎంబీ29' మూవీకి సంబంధించి శనివారం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. దీనికి ప్రత్యేకంగా పాస్‌లు కూడా విడుదల చేశారు. ఈ చిత్రాన్ని శ్రీదుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్ నారాయణ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దర్శకుడు రాజమౌళి ఈ చిత్రానికి సంబంధించి ఏ సమాచారం లేకుండా పృధ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా లుక్‌లతోపాటు సంచారి పాటను విడుదల చేసి సినిమాపై మరింత ఆసక్తి రేకెత్తిస్తున్నారు. ఈ నెల 15న రామోజీ ఫిల్మ్ సిటీ ఈ చిత్రానికి సంబంధించి ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జియో హాట్‌స్టార్‌లో ఈ వేడుక స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈవెంట్‌ను వీక్షించడానికి వచ్చే అభిమానులు, ప్రేక్షకుల కోసం చిత్ర బృందం ప్రత్యేకంగా పాస్‌లు సిద్ధం చేసింది. పాస్‌పోర్ట్ తరహాలో తీర్చిదిద్దిన ఈ పాస్‌లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్‌కు సంబంధించి ఆయన పుట్టినరోజులు విడుదల చేసిన ప్రీలుక్‌లో ధరించిన త్రిశూలం బొమ్మతో ప్రింట్ చేసిన పాస్‌లో లోపల పేజీలో మహేశ్, ప్రియాంక, పృధ్వీరాజ్, రాజమౌళి ఫొటోలను, ఈవెంట్‌కు వచ్చేవారు పాటించాల్సిన సలహా, సూచనలు, రూట్ మ్యాప్ అందులో ఉంచారు. ప్రస్తుతం ఈ ఇన్విటేషన్ ప్రేక్షకుల్ని ఆకర్షిస్తోంది. అంతే కాదు ఈ కార్యక్రమానికి వచ్చే ప్రేక్షకులకు జాగ్రత్తలు చెబుతూ రాజమౌళి ఓ ప్రత్యేక వీడియో కూడా విడుదల చేశారు. ఆ ఈవెంట్‌కు పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తారని, పాస్ లేకుండా వచ్చి ఇంబ్బందులకు గురి కావొద్దని రాజమౌళి స్పష్టం చేశారు. ఈ ఇన్విటేషన్ చూసి రాజమౌళి ఆలోచనలు.. ప్లానింగ్ నెక్ట్స్ లెవల్ అంటూ, నీ ఇన్నోవేటివ్ థాట్స్ వర్త్ జక్కన్న వర్త్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.




# గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ ఫ్యాన్స్‌కు మహేష్ బాబు రిక్వెస్ట్

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 14 :**



మహేష్ బాబు రాజమౌళి కాంబోలో తెర తెరకెక్కుతున్న SSMB29 మూవీకి సంబంధించి రేపు గ్లోబొ ట్రేటర్ ఈవెంట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీనికి పాసులు ఉంటేనే రావాలంటూ తన ఫాన్స్ కు రిక్వెస్ట్ చేస్తూ వీడియో రిలీజ్ చేశారు. ప్రతి ఒక్కరు ఇన్స్ట్రక్షన్స్ పాటించండి. పోలీసులు, గ్రాండ్ స్టాఫ్ కు సపోర్ట్ చేయండి పాసులు లేకుండా రాకండి. ఇలాంటి ఈవెంట్స్ మనం చేసుకుంటూనే ఉంటాం. రేపు కలుద్దాం అని తెలిపారు.




# సంక్రాంతి రిలీజ్ కోటాలో అఖండ-2

టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్‌లలో 'అఖండ 2' ఒకటి. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయానంతరం వస్తున్న సీక్వెల్ కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ పీక్స్‌కి చేరింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. బాలయ్య పవర్‌ఫుల్ లుక్, బోయపాటి స్టైల్ మాస్ ఎలివేషన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా షూటింగ్, డబ్బింగ్ పూర్తయ్యాయి. అయితే, విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా వేగంగా సాగుతున్నాయి. మేకర్స్ ముందుగా ప్రకటించిన డిసెంబర్ 5 రిలీజ్ ఇప్పటికి అనుమానాస్పదంగా మారింది. రిలీజ్‌కి ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో అంత వేగం కనిపించక పోవడంతో మూవీ విడుదలపై అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాక ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, మేకర్స్ ఇప్పుడు సంక్రాంతి రిలీజ్ పై దృష్టి పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి 9న విడుదల కావాల్సిన రాజాసాబ్ సినిమా పనులు పూర్తి కావడం లేదని , దీంతో ఆ స్లాట్ ఖాళీ కావచ్చని టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆ తేదీకి అఖండ 2ను రిలీజ్ చేసేందుకు టీమ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే, ఈసారి సంక్రాంతికి బాలయ్య ,చిరంజీవి బాక్సాఫీస్ క్లాష్ జరిగే అవకాశం ఉంది. చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు చిత్రం'తో రానుండగా, బాలయ్య 'అఖండ 2'తో దుమ్మురేపేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే అభిమానులు సోషల్ మీడియాలో 'అఖండ 2 ఎప్పుడు రిలీజవుతుంది?', 'సంక్రాంతికేనా?' అని ప్రశ్నలు కురిపిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే రిలీజ్‌పై స్పష్టమైన ప్రకటన ఇవ్వనున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అఖండ 2 రిలీజ్ డేట్ చర్చ హాట్ టాపిక్‌గా మారింది.

# ఓటిటిలోకి వచ్చేసిన రెండు సినిమాలు

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 14 :**

ఓటీటీలో కొత్త కంటెంట్ కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు నెట్ ఫ్లిక్స్ రెండు కొత్త తెలుగు చిత్రాలను అందుబాటులోకి తెచ్చింది. ఇటీవల థియేటర్లో సందడి చేసి "తెలుసు కదా", "డ్యూడ్ "చిత్రాలు శుక్రవారం నుంచి నెట్ఫ్లిక్స్ స్ట్రీమింగ్ కు రావడం సినీ ప్రేక్షకులకు ఉత్సాహం పెంచింది. సిద్దు జొన్నలగడ్డ హీరోగా, శ్రీనిధి శెట్టి ,రాశిఖన్నా హీరోయిన్లు తెరకెక్కిన "తెలుసు కదా" మూవీ ఈ దీపావళికి విడుదలై మంచి విజయాన్ని సాధించింది. ఇప్పుడు ఈ చిత్రం నెట్ ఫ్లిక్స్ లో తెలుగు సహా ఇతర భాషల్లో అందుబాటులోకి వచ్చింది. మరోవైపు థియేటర్లో మంచి టాక్ తెచ్చుకున్న "డ్యూడ్" కూడా ఇప్పుడు నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రదీప్ రంగనాథన్ ,మమత బైజు జంటగా నటించిన ఈ చిత్రం మంచి ఎమోషన్లతో పాటు ఎంటర్టైన్మెంట్ మిక్స్ చేస్తూ యువతను బాగా ఆకట్టుకున్న ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకుల ముందుకొచ్చింది.




# ఈ నెలాఖరులో స్పిరిట్ రెగ్యులర్ షూటింగ్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బ్జడెట్‌తో తెరకెక్కనుంది. ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా అప్‌డేట్ అంటూ అనౌన్స్‌మెంట్‌ను వీడియోను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి దర్శకుడు సందీప్ రెడ్డి వంగ స్పందించాడు. ఈ సినిమా షూటింగ్‌ను నవంబర్ ఎండింగ్‌లో ప్రారంభించ బోతున్నట్లు సందీప్ రెడ్డి వెల్లడించాడు. నవంబర్ తర్వాత రెగ్యులర్ షూటింగ్ ఉండబోతుందని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నమని సందీప్ తెలిపాడు. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను సందీప్ ఖండించాడు. ఇక ఈ చిత్రంలో యానిమల్ భామ తృప్తి డిమ్రి కథానాయికగా నటించబోతుంది.

# రివాల్వర్ రీటాగా వస్తోన్న కీర్తి సురేశ్

విభిన్న పాత్రలతో దూసుకుపోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపించనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం. ఇది కామెడీ అంశాలతో కూడిన పక్కా యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రాబోతుంది.




# షారూఖ్ ఖాన్‌ను డైరెక్ట్ చేయనున్న బుచ్చిబాబు



'ఉప్పెన' సినిమాతో మంచి హిట్ అందుకున్న యువ దర్శకుడు బుచ్చిబాబు సానా ఇప్పుడు పెద్దితో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి సంబంధించి విడుదలైన వీడియోలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. మూవీ హిట్ అనే అభిప్రాయానికి వచ్చేశారు ఫ్యాన్స్. ఇక 'పెద్ది' తరువాత బుచ్చిబాబు తన కెరీర్‌లో మరో భారీ ప్రాజెక్ట్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా మైత్రి మూవీ మేకర్స్ తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ భాషల్లోనూ సినిమాలు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే తమిళంలో గుడ్ బ్యాడ్ అగ్లీ, హిందీలో జాట్ సినిమాలు నిర్మించిన ఈ బ్యానర్, ఇప్పుడు బాలీవుడ్ లో సూపర్ క్రేజీ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తోందట. ఇటీవలే మైత్రి మూవీ మేకర్స్ ప్రతినిధులు షారుఖ్ ఖాన్‌ను కలిసి ప్రాజెక్ట్ గురించి చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించడానికి దర్శకుడిగా బుచ్చిబాబును ఎంపిక చేసినట్టు సమాచారం. 'ఉప్పెన' నుంచి 'పెద్ది' వరకు తన పనితీరుతో ఆకట్టుకున్న బుచ్చిబాబు.. షారూఖ్ లాంటి స్టార్‌ని డైరెక్ట్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలలో చర్చనీయాంశం అయింది.

# శ్రీవారిని దర్శించుకున్న అంజలి

కలియుగ దైవం తిరుమల శ్రీవారిని నటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో వీరిద్దరూ కలిసి స్వామివారి దివ్య దర్శనంలో పాల్గొన్నారు. దర్శనం పూర్తయిన తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి స్వామివారి పవిత్ర తీర్థం ప్రసాదాలు సమర్పించారు. 'గీతాంజలి', 'గీతాంజలి మళ్లీ వచ్చింది' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో నటి అంజలి, నటుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే.



# తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

## నియోజకవర్గం ప్రజల వెన్నంటే ఉంటా

**- విజయం అందించిన ప్రజలకు నవీన్ కృతజ్ఞతలు**



**హైదరాబాద్, నవంబర్14( వెలుతురు):** నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయనని జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడలో విలేకర్లతో మాట్లాడుతూ.. అధిక బ్జడెట్ తీసుకువచ్చి.. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో తనను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలుపించినందుకు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు. ఎంతో కష్టపడి జూబ్లీహిల్స్ కార్యకర్తలు తనను గెలిపించుకున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా అని పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన సమయంలో కక్ష పూరిత రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. కానీ తాను అలాంటి రాజకీయాలు చెయ్యనన్నారు. అందరితో కలుపుకొని వెళ్లి.. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మన ప్రాంత సమస్యలు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. తనను, తన కుటుంబం వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ ఓట్లు అడిగారని.. అందుకు జూబ్లీహిల్స్ ప్రజలు గట్టిగా సమాధానం ఇచ్చారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. రిగ్గింగ్, దౌర్జన్యం అనేవి తప్పుడు మాటలని నవీన్ యాదవ్ వ్యాఖ్యానించారు. మరోవైపు.. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంపై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ దౌర్జన్యాలు, రిగ్గింగ్ వల్లే ఆ పార్టీ అభ్యర్థికి ఈ విజయం సొంతమైందంటూ విమర్శించింది. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్ పై విధంగా స్పందించారు.

## జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక

**- అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది**

**- ఓటమితో బిఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణ**

**హైదరాబాద్,నవంబర్14( వెలుతురు):**



జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతయింది. ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ ఘన విజయం సాధించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలో సైతం కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని వెల్లడించిన విషయం విదితమే. దీంతో ఓటమి చెందిన సునీత అధికార కాంగ్రెస్ తీరును తప్పుపట్టారు.

**- నెహ్రూ ఆలోచనలు, ఆశయాల బాటలో ముందుకు సాగాలి- మంత్రి సీతక్క**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 14:** తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేగంపేట సెస్ ఆడిటోరియంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో కలిసి బెలూన్లు ఎగురవేసి వేడుకలను ప్రారంభించిన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, పిల్లల మధ్య పూర్తిగా మమేకమై ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు స్వయంగా అందించి, వారిని ప్రేమగా చేరదీసి సందర్భం అక్కడి వాతావరణాన్ని మరింత ఉల్లాసభరితంగా మార్చింది. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద, బాలల హక్కుల కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, సభ్యులు కన్చర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బండి అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్‌కుమార్, అలాగే శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా పాల్గొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ప్రసంగించిన మంత్రి దేశ నిర్మాణానికి తన జీవితాన్నే అర్పించిన తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గారి త్యాగాలు, దేశాభిమానం ప్రతి భారతీయునికి ప్రేరణ అని పేర్కొన్నారు. పదేళ్లు జైలు జీవితం గడిపి, తన సంపూర్ణ ఆస్తినే దేశానికి రాసిచ్చిన నెహ్రూ గారి ఆలోచనలు, నైతిక విలువలు నేటి తరానికి మార్గదర్శకాలని ఆమె అన్నారు. ఆయన జన్మదినం మనందరికీ మనుషుల పట్ల ప్రేమ, పరులకు మేలు చేసే మనస్తత్వంతో నడుచుకోవాలని గుర్తు చేస్తుందని తెలిపారు.



చిన్నారుల సంరక్షణ, రక్షణ, అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ బోధన నుంచి పిల్లల పోషకాహారం వరకు సంపూర్ణ బాధ్యత ప్రభుత్వం తీసుకుంటోందని తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులని, చదువుతో ఎదుగుతూ వినయంతో మెలగాలని చిన్నారులకు సందేశమిచ్చారు. ఏ చిన్న కష్టానికైనా పిల్లలు వెనుకడుగు వేయకుండా, సవాళ్లను అవకాశాల్లా తీసుకుని ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. మహిళల సంక్షేమం కోసం నూతన విధానాన్ని రూపొందించే క్రమంలో నిపుణులు, మేధావులతో ఈ నెల 18న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం చిన్నారుల ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆసక్తిగా వీక్షించి వారి ప్రతిభను మెచ్చుకున్నారు. శిశు విహార్ తో పాటు వివిధ అనాధాశ్రమాల్లో ఉంటూ చదువులో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో మాట్లాడిన మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద, పిల్లలను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వంతో పాటు సమాజానిదని పేర్కొన్నారు. చిన్నారులపై జరిగే వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం బలమైన చర్యలు తీసుకుంటోందని, ఈ క్రమంలో న్యాయవాదులు,





నిపుణులు, స్వచ్ఛంద సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆనందం, ఉత్సాహం నిండిన ఈ వేడుకలో చిన్నారులు, అధికారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రిలయన్స్ పై ఓఎన్జీసీ ఆరోపణలు

**హైదరాబాద్, నవంబర్14( వెలుతురు):** రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావుల నుండి సుమారు 1.55 బిలియన్ డాలర్ల విలువైన గ్యాస్‌ను దొంగిలించిందని ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఈ కేసు నవంబర్ 18న విచారణకు రానుంది. నివేదిక ప్రకారం.. బాంబే హైకోర్టు నవంబర్ 4న సీబీఐ కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, దాని చైర్మన్ ముఖేష్ అంబానీపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది. 2004, 2014 మధ్య కృష్ణ గోదావరి బేసిన్‌లోని యాజమాన్యంలోని బ్లాకులలో రిలయన్స్ ఇండస్ట్రీస్ సైడ్‌వే బావులను తవ్వడం ద్వారా భారీ మోసానికి పాల్పడిందని పిటిషన్ ఆరోపించింది. దీని వలన క్షేత్రాల నుండి గ్యాస్ దొంగిలించబడి రిలయన్స్ బ్లాకులకు బదిలీ చేయబడింది. దొంగతనం, దుర్వినియోగం, నమ్మక ద్రోహం కింద రిలయన్స్, దాని డైరెక్టర్లపై కేసులు నమోదు చేయాలని CBI, ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్ కోర్టును కోరింది. కుట్ర ముంబైలో జరిగిందని, అందువల్ల దర్యాప్తు చేసే అధికార పరిధి ఉందని పిటిషనర్ వాదించారు. దొంగిలించబడిన గ్యాస్ విలువ 1.55 బిలియన్ డాలర్లకు పైగా ఉందని, దానితో పాటు 174.9 మిలియన్ డాలర్ల వడ్డీ కూడా ఉందని పేర్కొన్న కాంట్రాక్టులు, దర్యాప్తు నివేదికలు, A.P.షా కమిటీ నివేదికతో సహా కేసుకు సంబంధించిన అన్ని పత్రాలను స్వాధీనం చేసుకోవాలని పిటిషనర్ కోర్టును కోరినట్లు నివేదిక పేర్కొంది. ఈ సమస్య కొత్తది కాదు. 2013లోనే గ్యాస్ దొంగతనాన్ని అనుమానించి ప్రభుత్వానికి నివేదించింది. అయితే రిలయన్స్ ఈ గ్యాస్ స్వభావరీత్యా వలస వెళ్తుందని, అంటే ఇది సహజంగా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రవహిస్తుంది, కాబట్టి దానిని తీయడం తప్పు కాదని వాదించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ వివాదంలో మధ్యవర్తిత్వంలో గెలిచింది. అయితే ఫిబ్రవరి 14న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఒక ఉత్తర్వులో ఇది ప్రజా విధానానికి, భారతదేశ ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొంటూ ఈ నిర్ణయాన్ని రద్దు చేసింది. అమెరికన్ కన్సల్టెన్సీ సంస్థ డెగోలియర్ అండ్ మాక్‌నాటన్ నివేదిక రిలయన్స్ అనుమతి లేకుండా క్షేత్రాల నుండి గ్యాస్‌ను వెలికితీసిందని నిర్ధారించడం కూడా గమనించదగ్గ విషయం.




## విశాఖలో అట్టహాసంగా సిఐఐ సదస్సు

మార్గదర్శిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నా రు. ఏపీలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని స్పష్టం చేశా రు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలను కూడా అదానీ సంస్థ కల్పించిందని నొక్కిచెప్పారు. ఏపీ వృద్ధిలో అదానీ సంస్థ కూడా భాగస్వామి అవుతోందని చెప్పుకొచ్చారు. నైపుణ్యం ఉన్న యువత, మానవ వనరులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏపీని మంత్రి నారాలోకేష్ తీర్చిదిద్దుతున్నారని కరణ్ అదానీ ప్రశంసిం చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఏపీకి అంత ర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు వస్తున్నాయని జీఎంఆర్ సంస్థ చైర్మ న్ గ్రంధి మల్లిఖార్జునరావు వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మల్లిఖార్జునరావు పాల్గొని ప్రసంగించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకోసిస్టంను ఆంధ్రప్రదేశ్‌లో సిద్ధం చేస్తున్నామని వివరించారు. మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ కేంద్రం కూడా భోగాపురం ఎయిర్ పోర్టుకు వస్తోందని వెల్లడించారు. ప్రపంచస్థాయి ప్రమాణాల తో కూడిన మౌలిక సదుపాయాలు ఏపీలో ఇప్పుడు సాకారం అవుతున్నాయని మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోందని భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండీ అమిత్ కల్యాణి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ కూడా ఈ రంగాల్లో ముందడుగు వేస్తోందని తెలిపారు. ఏపీ వృద్ధిలో భారత్ ఫోర్జ్ కూడా భాగస్వామి అవుతోందని వివరించారు. నౌకా నిర్మాణం, పర్యాటక, తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇప్పటికే డిఫెన్స్ ఉత్పత్తుల తయారీలో ఏపీతో కలిసి పనిచేస్తున్నామని వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాలు కల్పించే అంశంలోనూ భారత్ ఫోర్జ్ సంస్థ భాగస్వామి అయ్యిందని అమిత్ కల్యాణి పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకెళ్తోందని భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షు రాలు సుచిత్రా కె.ఎల్లా ఉద్ఘాటించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సుచిత్రా కె.ఎల్లా పాల్గొని ప్రసంగించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని తెలిపారు. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతోందని చెప్పుకొచ్చారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారని ఉద్ఘాటించారు. అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సిన్ తయారు చేసి అందించిందని సుచిత్రా కె.ఎల్లా పేర్కొన్నారు.

### దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్

దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోందని అన్నారు. ఏపీలో పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేసే వారికి భూమి కొరత లేదని... వారికి వేగంగా భూములు కేటాయిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పెట్టుబడులకు అనుకూలమైన 25 పాలసీలు రాష్ట్రంలో అమల్లో ఉన్నాయని వివరించారు. శుక్రవారం విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడులకు అవసరమైన సంస్కరణలు కూడా తెచ్చామని స్పష్టం చేశారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఏపీలో ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సావరిన్ గ్యారంటీని కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎనానమీ అవుతుంది. దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు వచ్చారన్నారు. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. గ్రీన్‌ఎనర్జీ వినియోగం, స్వర్ణాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుంది. ఏపీకి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కేవలం 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని ఉద్ఘాటించారు. ఏపీ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కూడా దక్కుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని నొక్కిచెప్పారు. వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం తమకుందని పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని నిర్మించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడులు, వాణిజ్య, వ్యాపారం, ఒప్పందాల కోసం మాత్రమే కాదని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్ మేధోపరమైన చర్చలు, ఆవిష్కరణల గురించి కూడా అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'దేశంలోనే సుందరమైన నగరం విశాఖపట్నం. ఈ నగరాన్ని సురక్షిత నగరంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్.. డైనమిక్, సృజనాత్మకత కలిగిన నాయకుడు. దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ ఉంది. పెట్టుబడుదారుల లక్ష్యంగా ఏపీ మారుతోంది. మోదీ పాలనా సంస్కరణలను దేశ ప్రజలు నమ్మారు. మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. వచ్చే ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వమే గెలుస్తుంది. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారు. 2047లోగా మనదేశం నెంబర్‌వన్ ఎకానమీ అవుతుంది. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు చేపట్టాం. గ్రీన్ ఎనర్జీ వినియోగం, స్వర్ణాంధ్ర దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. వనరులు సమర్థంగా వాడుకుంటే ఏపీ అభివృద్ధికి ఆకాశమే హద్దు. మరో రెండేళ్లలో డ్రోన్ ట్యాక్సీలు వస్తాయి. ఏపీ అభివృద్ధిలో పర్యాటక రంగానిది కీలకపాత్ర. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం. మరో మూడేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనేది మా లక్ష్యం. ఏపీకి పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు రావాలనేదే మా లక్ష్యం. 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### గ్లోబల్ ట్రేడ్ గేట్‌వేగా విశాఖపట్నం

2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతోందని వివరించారు. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుందని చెప్పుకొచ్చారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడేనని... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైనదేనని గోయల్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో పీయూష్ గోయల్ పాల్గొని ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదని.. యావత్ భారతదేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారని ప్రశంసించారు. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్నతను సాధిస్తామని పేర్కొన్నారు. టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నామని వివరించారు. భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నా మని పీయూష్ గోయల్ వెల్లడించారు. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నామని నొక్కిచెప్పారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని వివరించారు. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. వసుధైక కుటుంబం అనే భారతీయ భావనను కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి నిరూపించామని ఉద్ఘాటించారు. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికి అనుగుణంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నామని పీయూష్ గోయల్ వివరించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా, జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెద్దఎత్తున భారత్ ఆకర్షిస్తూనే ఉందని వివరించారు. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సీఐఐ సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆలోచనలు, ఆవిష్కరణలు రావటం అభినందనీయమని అన్నారు. వాణిజ్య ప్రదర్శనలకు, ఎగ్జిబిషన్లు, సదస్సులకు వీలుగా ఢిల్లీలో భారత్ మండపం ఉన్నట్లే ఆంధ్రా మండపం నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు.

### అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు. గవర్నెన్స్, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని పేర్కొన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుందని.. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది అని అన్నారు. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com